


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 01-12-2019 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 72 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# బలపరీక్షలో నెగ్గిన ఉద్ధవ్

- సభ నుంచి వాకౌట్ చేసిన బీజేపీ ఎమ్మెల్యేలు
- ఉద్ధవ్ ప్రభుత్వానికి 169 మంది సభ్యుల మద్దతు



ముంబై: ఉద్ధవ్ థాకరే సారథ్యంలోని 'మహా వికాశ్ అఘాడి' సర్కార్ మహారాష్ట్ర అసెంబ్లీలో బలనిరూపణ చేసుకుంది. ప్రభుత్వంపై ప్రవేశపెట్టిన విశ్వాసతీర్మానం నెగ్గింది. తీర్మానాన్ని 169 మంది సభ్యులు బలపరచగా, ఒక్కరు కూడా వ్యతిరేకించలేదు. బీజేపీ సహా మొత్తం 109 మంది సభ్యులు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. బీజేపీ నుంచి 105 మంది సభ్యులు వాకౌట్ చేయగా, ఇతరులు నలుగురు సభకు గైర్హాజయ్యారు. అసెంబ్లీ సమావేశాలు నిబంధనలకు విరుద్ధంగా ప్రారంభమైనందున సమావేశాలను బహిష్కరిస్తున్నట్టు బీజేపీ ప్రకటించింది. ఆ వెంటనే సభను బాయ్‌కాట్ చేసింది. బలనిరూపణ చెల్లదని బాయ్‌కాట్ అనంతరం మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మీడియా ముందు వ్యాఖ్యానించారు. సభా నిబంధనలు పాటించకుండా జరిగిన ఎన్నిక రాజ్యాంగ విరుద్ధమని ఆయన అన్నారు.

అంతకుముందు, అసెంబ్లీలో బలపరీక్ష సందర్భంగా బీజేపీ తీవ్ర నిరసన తెలిపింది. సుప్రీం కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా ప్రొటెం స్పీకర్ సభను నిర్వహిస్తున్నారని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. అనంతరం సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్టు ప్రకటించింది. విశ్వాస పరీక్ష తీర్మానాన్ని తొలుత కాంగ్రెస్ నేత అశోక్ చవాన్ ప్రవేశపెట్టగా, ఎన్సీపీ నుంచి నవాబ్ మాలిక్, శివసేన నుంచి సునీల్ ప్రభు తర్వాత ప్రతిపాదించారు. ప్రతిపక్షాలు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో, బల పరీక్షకు సభ్యులు సహకరించాలని ప్రొటెం స్పీకర్ విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ విపక్షంలో ఉన్న బీజేపీ సభ్యులు ఆందోళనను కొనసాగించారు. అనంతరం ప్రొటెం స్పీకర్ తీరుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నట్టు బీజేపీ ప్రకటించింది.

# విశాఖ మెట్రో రైలు ప్రాజెక్ట్ సిద్ధం

- ఫేస్ 1 లో 46.42 కి. మీ., నిర్మాణం - స్టీల్ ప్లాంట్ - కొమ్మాది, గురుద్వారా
- పాత పోస్ట్ ఆఫీస్, తాటిచెట్లపాలెం- రామకృష్ణ బీచ్ కారిడార్లు
- అనకాపల్లి, ఆనందపురం పెందుర్తి రుషికొండ భీమిలిభోగాపురంల వరకు విస్తరణ
- లైట్ రైల్, ఆధునిక డిజైన్లలో కోచ్‌లు - జనవరి నాటికి ఎన్ఏడి ఫ్లైఓవర్ సిద్ధం

## పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం : రాష్ట్రానికే ప్రతిష్టాత్మకమైన విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్ ప్రారంభించడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు పురపాలక పరిపాలన, నగరాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. శనివారం వి.ఎం.ఆర్.డి.ఎ సమావేశ మందిరంలో లో ప్రజా ప్రతినిధులు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖ నగర సర్వతోముఖాభివృద్ధికి ఆసక్తితో ఉన్నారన్నారు. మెట్రో రైలు ప్రాజెక్టును సిద్ధం చేయమని ఆయన ఆదేశాలను అనుసరించి మెట్రో రైల్ ప్రాజెక్టుల నిర్మాణంలో నిపుణులైన అమరావతి మెట్రో రైల్ ప్రాజెక్ట్ ఎం.డి రామకృష్ణారావుకు ప్రాజెక్టు పనిని అప్పగించామని చెప్పారు. ఉదయం నుండి నగరాన్ని, నగరంలో ఉన్న ట్రాఫిక్, మెట్రో అవకాశాలను పరిశీలించిన మీదట ఆయన సమగ్రమైన ప్రణాళికను రూట్ మ్యాప్ తో సమర్పించారని వెల్లడించారు. విశాఖ పట్నంలో లైట్ మెట్రో అయితే బాగుంటుందని గుర్తించారన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా మొదటి ఫేసులో స్టీల్ ప్లాంట్ నుండి గాజువాక ఎన్.ఏ.డి గురుద్వారా, హనుమంతువాక మీదుగా కొమ్మాది వరకు, 34.23 కి.మీ., నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు 5.26 కి.మీ తాటి చెట్ల పాలెం నుండి రామకృష్ణ బీచ్ వరకు 6.91 కి.మీ మొత్తం 46.42 కి.మీ ఇలా మూడు కారిడార్లలో నిర్మించడం జరుగుతుందన్నారు. రెండవ ఫేస్ లో కొమ్మాది నుండి ఆనందపురం, భోగాపురం వరకు, ఎన్ఏడి నుండి పెందుర్తి, స్టీల్ ప్లాంట్ తరువాయి 2లో..

## ప్రియాంక గురించి ఆలోచిస్తే భయమేస్తోంది



భీమవరం : పశు వైద్య డాక్టర్ ప్రియాంకరెడ్డి దారుణహత్యను ఏపీ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత తీవ్రంగా ఖండించారు. ప్రియాంక తన చెల్లికి చేసిన ఫోన్ కాల్ చూస్తుంటే దేశంలో అమ్మాయిల తరువాయి 2లో..

## పరోక్ష యుద్ధంతో పాక్ గెలవలేదు : రక్షణ మంత్రి



ముంబై : భారత్‌తో ప్రత్యక్ష యుద్ధంలో గెలవలేమని భావించిన పాకిస్తాన్, ఉగ్రవాదుల ద్వారా పరోక్ష యుద్ధం చేస్తుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. శనివారం పుణెలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీలో తరువాయి 2లో..

## చంద్రబాబు పర్యటనలో దాడిపై హోంశాఖ ముఖ్యకార్యదర్శికి కళా లేఖ

అమరావతి: మాజీ సీఎం చంద్రబాబు రాజధాని పర్యటనలో జరిగిన దాడిపై హోంశాఖ ముఖ్యకార్యదర్శికి టీడీపీ సీనియర్ నేత కళా వెంకట్రావు లేఖ రాశారు.

జడ్ ప్లస్ భద్రతలో ఉన్న మాజీ సీఎంపై జరిగిన దాడిపై విచారణ జరపాలని కోరారు. పోలీసులే నిరసనలకు అనుమతి ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## 9 అవార్డులతో టాప్‌లో నిలిచిన

# ఏపీ పోలీస్ శాఖ



అమరావతి : ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే తొలిసారిగా పోలీస్ శాఖలో ప్రవేశ పెట్టిన వీక్లీ ఆఫ్ విధానానికి స్కాచ్ ఆర్డర్ ఆఫ్ మెరిట్ అవార్డు లభించింది. అంతేగాక.. వేర్వేరు విభాగాల్లో ఏపీ పోలీస్ శాఖకు 9 స్కాచ్ అవార్డులతో పాటు దేశంలోనే టాప్ ప్లేస్‌లో నిలిచింది. ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగిన స్కాచ్ సమ్మిట్‌లో ఈ స్కాచ్ ఆర్డర్ ఆఫ్ మెరిట్ అవార్డులను సంబంధిత విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు అందుకున్నారు. అవార్డు ఎంపికలో భాగంగా వీక్లీ ఆఫ్ విధానంపై జరిగిన ఆన్‌లైన్ ఓటింగ్ కు అనూహ్య స్పందన లభించింది. దేశంలోనే తొలిసారిగా పోలీస్ శాఖలో వీక్లీ ఆఫ్ విధానం ప్రవేశపెట్టడంతోపాటు పూర్తిగా అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రికార్డులకెక్కింది.

శనివారం నాటికి ఆరు నెలల పాలన పూర్తి చేసుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఇదే రోజున ఈ శుభవార్త అందడం పట్ల పోలీసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వీక్లీ ఆఫ్ తోపాటు ఉమెన్ జువైనల్ వింగ్, ఫేస్ ట్రాకర్, ప్రేరణ, స్ఫూర్తి, ఇంటిగ్రేటెడ్ సర్వైలెన్స్ అండ్ రీసెర్చ్ సెంటర్, జూనియర్ ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్స్, ట్రాన్స్‌ఫర్ మేనేజ్‌మెంట్ సిస్టం, విజిటర్ మోనిటర్ సిస్టం తదితర విభాగాలకు కూడా స్కాచ్ ఆర్డర్ ఆఫ్ మెరిట్ అవార్డులు లభించాయి.

అవార్డులను ఆయా విభాగాలకు చెందిన పోలీసు ఉన్నతాధికారులు అందుకున్నారు. అవార్డులు అందుకున్న పోలీసులను ఏపీ డీజీపీ గౌతమ్ సవాంగ్ అభినందించారు. కార్యక్రమంలో డీజీపీ గౌతమ్ సవాంగ్‌తో పాటు విశాఖపట్నం కమిషనర్ ఆర్‌కే మీనా, వివిధ జిల్లాల ఎస్పీలు, కమిషనర్లు, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### వైద్యురాలి హత్య కేసు..

## నిందితులకు 14 రోజుల రిమాండ్

నిందితులకు ఉరి శిక్ష పడేలా చేస్తాం
త్వరలోనే చట్టాల్లో మార్పులు
: కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి కిషన్‌రెడ్డి

నా కొడుకుకు ఉరిశిక్ష వేసినా ఫర్వాలేదు : చెన్నకేశవులు తల్లి

దరాబాద్: వైద్యురాలి కేసులో నిందితులైన మహ్మద్ పాష, జొల్లి శివ, చెన్న కేశవులు, నవీన్ కుమార్‌ను మెజిస్ట్రేట్ ఎదుట పోలీసులు హాజరుపర్చారు. తొలుత నిందితులనే మెజిస్ట్రేట్ వద్దకు తీసుకెళ్లాలని పోలీసులు భావించారు. అయితే స్టేషన్ వద్దకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడం, నిరసన వ్యక్తం చేస్తుండటంతో వారి నుంచి నిందితులకు హానీ ఉందని గ్రహించిన పోలీసులు మెజిస్ట్రేట్‌కు విషయాన్ని తెలిపారు. దీంతో పరిస్థితిని అర్థం చేసుకున్న మెజిస్ట్రేట్ పాండూనాయక్.. షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కే వచ్చారు. నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించారు. అంతకుముందు నిందితులు నలుగురికి పోలీస్ స్టేషన్‌లోనే వైద్య పరీక్షలు నిర్వహించారు.

ఇదిలాఉండగా, షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ వద్ద ఇంకా ఉద్రిక్తత కొనసాగుతోంది. పెద్ద ఎత్తున తరలివచ్చిన నిరసనకారులు నిందితులకు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. కామాంధులను ప్రజాక్షేత్రంలో ఉరి తీయాలంటూ డిమాండ్ తరువాయి 2లో..

## 'అసంఘటిత కార్మికులకు మంచి పథకం'



విజయవాడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరికి మంచి చేయాలని భావిస్తాయని మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆటో నగర్ లోని ఆటో టెక్నిషియన్ అసోసియేషన్ హాలు లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కార్మిక శాఖ అధ్వర్యంలో నిర్వహించిన పింఛను వారోత్సవాల్లో మంత్రి వెల్లంపల్లి పాల్గొన్నారు. ఆయన ప్రధానమంత్రి శ్రమ్ యోగిమాన్ ధన్, వర్తకులకు నూతన పింఛను పథకాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెల్లంపల్లి పెన్షన్ పథకంలోని అర్హులైన, నమోదు చేసుకున్న లబ్దిదారులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఒక మంచి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ముఖ్యంగా అసంఘటిత కార్మికులకు ఇది మంచి పథకమని తెలిపారు. 18 నుంచి 40 ఏళ్ల వారు ఇందుకు అర్హులని చెప్పారు. నెలకు రూ. 55 నుంచి రూ. 250 వరకు వయసును బట్టి చెల్లిస్తామని వివరించారు. 60 ఏళ్ల తర్వాత నెలకు రూ. 3 వేలు పింఛను రూపంలో అందిస్తామని తెలిపారు. ప్రతి నెల ఇది కడితే కార్మికులకు భరోసా లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. దీనిపై విస్తృతంగా అవగాహన కల్పించాలని తరువాయి 2లో..

## జగనన్న విద్యా దీవెనకు ప్రభుత్వం ఉత్తర్వులు

అమరావతి: జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన పథకాల అమలుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు జగన్న విద్యా దీవెన పథకం ద్వారా పూర్తిస్థాయిలో ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించాలని నిర్ణయం తీసుకుంది. బీసీ, కాపు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రవర్ణాల పేదలకు జగనన్న విద్యా దీవెన వర్తిస్తుంది. ఐటీఐ నుంచి పీహెచ్‌డీ వరకు అన్ని ఉన్నత విద్యలకు ఫీజు రీయంబర్స్‌మెంట్ అమలు కానున్నది. జగనన్న వసతి దీవెన పథకం కింద పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందనున్నది. జగనన్న వసతి దీవెన కింద ఐటీఐకి రూ. 10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ. 15 వేలు అందుతాయి. డిగ్రీ, ఇతర ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు ఏడాదికి రూ.20 వేలు తరువాయి 2లో..



# రేషన్ కార్డు తొలగింపులో అంగన్వాడీలకు మినహాయింపు ఇవ్వాలి

**- సోమవారం 4 గంటలకు ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా - అంగన్వాడీ అసోసియేషన్(ఏఐటియుసి) జిల్లా అధ్యక్షులు అప్పలరాజు**

నర్సీపట్నం : రేషన్ కార్డుల తొలగింపు ప్రక్రియ నుండి అంగన్వాడీలకు మినహాయింపు ఇచ్చి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అంగన్వాడీ అసోసియేషన్ (ఏఐటియుసి) జిల్లా అధ్యక్షులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. శనివారం నర్సీపట్నంలో కార్యకర్తలతో సమావేశంలో ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనిపై సోమవారం 4 గంటలకు ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని చెప్పారు. గతంలో సిపిఎంఎస్ ద్వారా వేతనాలు పొందేవారి కార్డులు ఆపేస్తామంటే స్పందన ద్వారా అన్ని జిల్లాల్లో వినతిపత్రాలు ఇచ్చామన్నారు. ఇటీవల బుధవారం బిఎల్ఒ డ్యూటిల నుండి విముక్తి కల్పించాలని రాష్ట్ర కమిషనర్‌ను సంఘ రాష్ట్ర అధ్యక్షులు జె.లలిత కలిసి విన్నవించారన్నారు. అదనపు విధులతో ప్రతీ నెలా రాని వేతనాలతో ఇబ్బందులు పడినా గౌరవం కాపాడు తున్నామన్నారు. కనీస వేతనం 25వేలు ఇస్తేనే ప్రస్తుత ధరలతో జీవనం సాగించగలరన్నారు. గ్రామీణ ప్రాంతంలో 10వేల రూపాయలు కంటే అధికంగా వేతనం పొందుతున్న వారి రేషన్ కార్డులు తొలగించాలనే ప్రక్రియ డిమాండ్ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కె.కృష్ణవేణి, జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మి, పి.అనంతలక్ష్మి, ప్రాజెక్టు కార్యదర్శి జి.ఆశాజ్యోతి, సహాయ కార్యదర్శి ఎన్.మణి తదితరులు పాల్గొన్నారు.



నర్సీపట్నంలో ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

# ఎస్డీఐలో ముగిసిన భూటాన్ అభ్యర్ధులకు శిక్షణ

విశాఖపట్నం: గత 15 రోజులుగా ఆరిలోవలోని స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో భూటాన్ కు చెందిన అభ్యర్ధులకొరకు నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ ఆపరేషన్ లో మెళుకువల పై శిక్షణా కార్యక్రమం శనివారం నాడు ముగిసింది.

ఈ సందర్భంగా స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ భూటాన్ లిమిటెడ్ కు చెందిన జనరల్ మేనేజర్ సుగం ప్రధాన్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. శిక్షణార్ధులు వెలుబుచ్చిన అభిప్రాయాలను క్రోడీకరిస్తూ, తమ దాని థింపూ నుండి విశాఖపట్నం వరకు అభ్యర్ధులను పంపినప్పుడు కలిగిన అనుమానాలను, తమదైన ప్రత్యేక నిర్వహణ శైలి ద్వారా, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ వారు, స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ వారు పటాపంచలు చేస్తూ, గుణాత్మకమైన శిక్షణను అందించారని, ఇందుకు సహకరించిన శిక్షకులు, ముఖ్యంగా సిరిపురంలోని మిలీనియం బంకు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. హెచ్పీసీఎల్ జనరల్ మేనేజర్ కే.శ్రీనివాస్ తమ ప్రసంగంలో, ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని దేశాల అభ్యర్ధులకు త్వరలో అందించబోతున్నట్లు తెలిపారు. శిక్షణలో ప్రతిభకనబరచిన అభ్యర్ధులకు విశాఖ క్షేత్రీయ కార్యాలయ ఇంచార్జ్ రవిశంకర్ ప్రసంసా పత్రాలు అందజేశారు. సంస్థ ప్రతినిధులు మహేష్, పల్లి శ్రీనివాస్, కిరణ్ తో సహ 50 మంది పాల్గొన్నారు.




## కమ్యూనిటి భవనాలను సచివాలయాలకు వినియోగించవద్దని వినతి



సింథియా/ములగాడ: సామాజికభవనాలను సచివాలయాల పాలనకు వినియోగించడం వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతారని, దీనిపై తగు ఆలోచన చేయాలని జిల్లా వైకాపా నాయకులు పొట్టిమూర్తి ఆధ్వర్యంలో 47వ వార్డు నాయకులు పశ్చిమ నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ మళ్ళ విజయప్రసాద్‌కు వినతి పత్రాన్ని అందజేసారు. పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 47వ వార్డులో ఉన్న పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా సమస్యను మళ్ళకు వివరించి వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా పొట్టి మూర్తి మాట్లాడుతూ ప్రజల అవసరాల మేరకు సామాజిక భవనాలను నిర్మించారని, అయితే సచివాలయాలకు వినియోగించడం వలన ప్రజలలో వ్యతిరేకిత వస్తుందని దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. వినతి పత్రాన్ని అందజేసిన వారిలో జయరాజ్, రాయపురెడ్డి అనీల్, చంటి, అప్పారావు తదితరులున్నారు.


## విప్లవాత్మక సంస్కరణలు అమలు చేస్తున్నాం

న్యూఢిల్లీ : దేశ ప్రధానమంత్రిగా రెండవ సారి బాధ్యతలు చేపట్టి ఆరు నెలలు పూర్తయిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సర్కార్ విజయాలపై సోషల్ మీడియాలో ప్రస్తావించారు. 130 కోట్ల మంది ప్రజానీకానికి సబ్ కా సాథ్, సబ్ కా వికాశ్, సబ్ కా విశ్వాస్ అనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. తన ప్రభుత్వ విజయాలపై, లక్ష్యాలను ట్విటర్‌లో పేర్కొన్నారు.

ప్రభుత్వ పనితీరుపై పలు అంశాలను తన వరుస ట్వీట్లలో? ప్రస్తావించారు. ముఖ్యంగా కశ్మీర్ స్వయంప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370 రద్దు, ఆర్థిక సంస్కరణలు వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామన్నారు.

పార్లమెంట్‌లో నిర్మాణాత్మక చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

## ప్రియాంకరెడ్డిని హత్య చేసినవారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి -సిపిఎం ఖండన



విశాఖపట్నం: ప్రియాంక రెడ్డిని అతిదారుణంగా అత్యాచారంచేసి చంపేసిన దోషులను వెంటనే శిక్షించాలని భారతకమ్యూనిస్టుపార్టీ(మార్క్సిస్టు), గ్రేటర్ విశాఖనగరకమిటీ డిమాండ్ చేస్తున్నది.ఈరోజు మహిళలు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదు.

రోజురోజుకు మహిళలపై అత్యాచారాలు పెరుగుతున్నాయి దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం స్పందించాలని, మహిళల రక్షణకు కేంద్ర ప్రభుత్వం ఒక చట్టం అవలంభించాలని అలాగే మహిళపై అత్యాచారం చేస్తున్న నేరగాళ్లకు కఠినమైన శిక్షలు విధించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నది. మొన్న నిర్భయ, నిన్న తెలంగాణలో ప్రియాంక రెడ్డి, తమిళనాడు లో రోజా, నేడు మనరాష్ట్రంలో విశాఖవాసి విజయనగరం పాలిటెక్నికల్ అగ్రికల్చలర్ పాలిటెక్నిక్ విద్యార్థిని ఆఖిల వార్డేన్ హెరాస్‌మెంట్ భరించలేక ఆత్మహత్య చేసుకుంది. ఇలా దేశంలో రోజురోజుకి మహిళలు అత్యాచారాలకు బలవుతున్నారు. ఎన్నికలలో మహిళల సంక్షేమమే పరమావధిగా ప్రకటించిన ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడంలేదు. మరోప్రక్క మహిళలపై అబండాలు మోపేవిదంగా తప్పుడు ప్రచారలు చేస్తున్నారు. నిర్భయచట్టం ఉన్నా కట్టుదిట్టంగా అమలు చేయాకపోవడంవల్ల ఈ పరిస్థితి వచ్చింది. కావున మహిళాపై అత్యాచారం చేస్తున్న నేరగాళ్లకు కఠినమైన శిక్షలు విధించాలని భారతకమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) గ్రేటర్ విశాఖనగర కమిటీ డిమాండ్ చేస్తుంది.

## ప్రియాంకరెడ్డి అత్యాచారం, హత్యకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



నర్సీపట్నం: హైదరాబాద్‌లో ప్రియాంకారెడ్డి అత్యాచారం, హత్యకు నిరసనగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నర్సీపట్నంలో సోమవారం సాయంత్రం భారీ ఎత్తున కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. శివపురం నుండి అబీద్‌సెంటర్ వరకు వచ్చి అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు. అత్యాచారం చేసిన నిందితులను వెంటనే ఉరి తీయాలని భారీ ఎత్తున నినాదాలు చేశారు. సమాజంలో మహిళల భద్రత కరువైందని, మృగాలు యధేచ్ఛగా రెచ్చిపోతు సమాజంలో ఆడపిల్లలకు భద్రత కరువైందని, ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకొని భవిష్యత్‌లో ఇలాంటి ఘోరాలు జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి దుర్గా భవానీ, వనజా, అత్తిలి విమల, ఐద్వా నాయకులు ఎల్.గౌరి, కెవి.సూర్యప్రభ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫణీంద్ర కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, డివైఎఫ్ఐ నాయకులు చిన్ని, చిరంజీవి, ఎఐఎస్ఎఫ్ నర్సీపట్నం నాయకులు దొర, జానీ అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడు దుర్మణం



గాజువాక: లారీ ఢీకొన్న ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు కొల్లి కన్నారెడ్డి(25) తలకు తీవ్రగాయాలు పాలై అక్కడిక్కడే దుర్మణం చెందగా, వెనుక కూర్చున్న మహిళకు తీవ్రగాయాలుపాలైంది. గాజువాక పోలీస్‌స్టేషన్ పరిధి షీలానగర్ వద్ద శనివారం ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలుప్రకారం.. మృతుడు కొల్లికన్నారెడ్డి తుంగ్లాం నుంచి బిహెచ్‌పివి మీదుగా గాజువాక వెళుతుండగా మార్గమధ్యలో షీలానగర్ సిగ్నల్ పాయింట్ వద్ద వెనుక నుంచి వస్తున్న లారీ(ఏపీ35టి 9265 నెంగల 12టైర్లు గల భారీ వాహనం) బలంగా ఢీకొంది. దీంతో ద్విచక్రవాహనంపై

**-వెనుక ఉన్న మహిళకు తీవ్రగాయాలు**

ఉన్న కొల్లి కన్నారెడ్డి క్రిందపడ్డాడు. దీంతో తలకు తీవ్రగాయాలు అవడంతో అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. వెనుక కూర్చున్న మహిళ (40)కు తీవ్రగాయాలుపాలైంది.

దీంతో విషయం తెలుసుకున్న గాజువాక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మహిళను 108 వెహికల్‌పై కె.జి.హెచ్‌కు చికిత్సకోసం తరలించగా, పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని తరలించారు. మహిళది పెదగంట్యాడ ప్రాంతమని, లిఫ్ట్ అడిగి ద్విచక్రవాహనం ఎక్కిందని, పూర్తి వివరాలు తెలియవలసిఉందని, కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు గాజువాక పోలీసులు తెలిపారు.

**మొదటి పేజీ తరువాయి**

# విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్ సిద్ధం

నుండి అనకాపల్లి, పాత పోస్ట్ ఆఫీస్ నుంచి రుషికొండ బీచ్ ల వరకు మొత్తం77.31 కి.మీలు, మూడవ ఫేస్ లో రిషికొండ బీచ్ నుండి భీమిలి బీచ్ వరకు 16.40 కి.మీ వరకు విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. రామకృష్ణ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్టు గురించి వివరిస్తూ హైదరాబాద్ మెట్రో కన్నా అనుకూలంగా పటిష్టంగా ఉండే విధంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. ప్రారంభంలో ప్రతి స్టేషన్ నుండి పది నిమిషాలకు ఒక ట్రైన్ ఉండేటట్లు కాలక్రమంలో రద్దీని బట్టి ప్రతి రెండు నిమిషాలకు మెట్రో ట్రైన్ అందుబాటులో ఉండే విధంగా రూపొందించామన్నారు విమానాశ్రయ ప్రాంతంలో , హనుమంతవాక దగ్గర 750వాట్స్ డి.సి కోచ్ డిపోలను ఏర్పాటు చేస్తామన్నారు. ఆయా ప్రాంతాలలో స్థలం అందుబాటులో ఉందన్నారు. మెట్రో నిర్మాణానికి రూ.8300 కోట్లు అంచనా వ్యయం వేయడం అయింది అన్నారు. మెట్రో నిర్మాణంలో ప్రస్తుత జాతీయ రహదారి భవిష్యత్ అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. అనకాపల్లి శాసనసభ్యులు గుడివాడ అమరనాథ్ మాట్లాడుతూ మొదటి ఫేజ్ లోనే లంకెలపాలెం వరకు పొడిగిస్తే ఎంతోమంది ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. అంతకుముందు వి.ఎం.ఆర్.డి.ఎ. అధ్యక్షుడు ద్రోణంరాజు శ్రీనివాస్ స్వాగతం పలికారు. అంతకుముందు మంత్రులు, అధికారులు, మెట్రో అధికారులు, ప్రజా ప్రతినిధులు కూర్మన్నపాలెం, గాజువాక, ఎన్ఏడి కొత్త రోడ్డు, తాటిచెట్లపాలెం న్యూ కాలనీ, జైలు రోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్స్, గురుద్వారా, సిరిపురం, ఆర్కే బీచ్, పాత పోస్ట్ ఆఫీస్ మొదలైన ప్రాంతాలను అక్కడి పరిస్థితులను ట్రాఫిక్ సమస్యలను పరిశీలించారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పార్లమెంట్ సభ్యులు వి.వి.సత్యనారాయణ ఎం.ఏ.యు.డి స్పెషల్ సెక్రటరీ భరద్వాజ్ ద్వివేది, జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్, వి.ఎం.ఆర్.డి.ఎ కమీషనర్ పి.కోటేశ్వరరావు, జీ.వీ.ఎం.సీ. కమిషనర్ డా.జి.సృజన జె.సి. ఎల్.శివ శంకర్ ట్రాఫిక్ డీ.సీ.పీ. ఉదయ భాస్కర్ అమరావతి ప్రాజెక్టు డిప్యూటీ సి.ఈ.రంగారావు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వి.ఎం.ఆర్. డి.ఎ, జీవీఎంసీ అధికారులు కే.కే.రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక గురించి ఆలోచిస్తే భయమేస్తోంది

పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నందుకు బాధ కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోజు రాత్రి అమ్మాయిని ఎంత వేధించి ఉంటారో ఆలోచిస్తేనే తనకు భయం కలుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడైనా ఆడపిల్లలు ఆపదలు ఉంటే వారిని రక్షించాల్సిన బాధ్యత ఆయా ప్రభుత్వాల మీద ఉంటుందని స్పష్టం చేశారు. పోలీస్‌స్టేషన్‌కు ఆపదలో ఉన్నాము అని ఎవరైనా ఫోన్ చేస్తే ఆ పరిధి తమది కాదంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పకుండా తక్షణమే స్పందించి రక్షణ కల్పిస్తే బాగుంటుందని వెల్లడించారు. ప్రియాంక రెడ్డి హత్యకు కారణమైన వారికి మరణ శిక్ష లేదా యావజ్జీవ కారాగార శిక్షలతో కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు.

## పరోక్ష యుద్ధంతో పాక్ గెలవలేదు : రక్షణ మంత్రి

జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన సైనికాధికారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. పాకిస్తాన్ ఉగ్రవాదం ద్వారా భారత్‌పై పరోక్ష యుద్ధం చేస్తోంది. కానీ ఏ పద్ధతిలోనైనా సరే. పొరుగు దేశం ఎన్నటికీ మనపై గెలవజాలదని వెల్లడించారు.

### వైద్యురాలి హత్య కేసు..

## నిందితులకు 14 రోజుల రిమాండ్

చేశారు. ఈ క్రమంలో అదుపుతప్పిన ఆందోళనకారులు పోలీసులపైకి చెప్పులు విసిరారు. దీంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు నిరసనకారులపై పోలీసుల లాఠీఛార్జ్ చేశారు.

దేశవ్యాప్తంగా సంచలనం స ృష్టించిన ప్రియాంక రెడ్డి హత్యాచార ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవుతున్నాయి. సామాన్యుల నుంచి సినీ రాజకీయ ప్రముఖుల వరకు ప్రతీ ఒక్కరూ ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నారు. నిందితులకు ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేస్తున్నారు. తాజాగా ప్రియాంకారెడ్డి హత్య కేసు నిందితుకుల ఉరి శిక్ష పడేలా చేస్తామని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రియాంక కుటుంబ సభ్యులను శనివారం ఆయన పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బ్రిటీష్ కాలంలో రూపొందించిన చట్టాలకు త్వరలోనే మార్పులు చేయబోతున్నట్టు తెలిపారు. బాధితులకు సత్వర న్యాయ పరిష్కారం లభించే విధంగా ఐపీసీ, సీఆర్‌పీసీ చట్టాల్లో మార్పులు తీసుకురాబోతున్నామని పేర్కొన్నారు. చాలా కేసుల్లో ట్రయల్ కోర్టులు విధించిన తీర్పులను హైకోర్టులో సవాల్ చేస్తున్నారని.. ఇకనుంచి అలాంటి ప్రక్రియ లేకుండా చేస్తామని అన్నారు. ట్రయల్ కోర్టులో విధించిన తీర్పును మధ్యలో మరో కోర్టులో సవాల్ చేసే అవకాశం లేకుండా ఏకంగా సుప్రీంకోర్టులోనే తేల్చుకునేలా చట్టాలను మారుస్తున్నట్టు తెలిపారు. త్వరలోనే ఈ అంశంపై లోక్‌సభలో కూడా ప్రస్తావిస్తానని పేర్కొన్నారు. అలాగే మహిళల రక్షణ కోసం112 ప్రత్యేక యాప్‌లను రూపొందించామని, ప్రతీ మహిళా ఆ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ప్రియాంకను ఎలా చంపారో.. తన కొడుకును కూడా అలాగే చంపినా ఫర్వాలేదని ప్రియాంకారెడ్డి హత్యకేసు నిందితుల్లో ఒకడైన చెన్నకేశవులు తల్లి జయమ్మ మీడియాకు తెలిపారు. తన కొడుకు ఇలాంటి పని చేశాడని తెలిసి తన భర్త ఆత్మహత్యకు యత్నించాడని ఆవేదన వ్యక్తం చేశారు.ం

## 'అసంఘటిత కార్మికులకు మంచి పథకం'

మంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి యువతను ప్రోత్సహించాలని 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని చట్టం చేశారని వెల్లంపల్లి శ్రీనివాసరావు గుర్తు చేశారు. అసంఘటిత కార్మికులకు ఈ పింఛను పథకం ఓ వరమని కార్మికశాఖ కమిషనర్ రేఖారాణి పేర్కొన్నారు. చాలామంది ప్రభుత్వ పించనుపైనే ఆధారపడి ఉన్నారని తెలిపారు. ప్రధానమంత్రి శ్రమ్ యోగిమాన్ ధన్ పింఛను పథకంలో కార్మికులు చేరటం అందరికీ మంచి సౌలభ్యమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, కార్మికశాఖ కమిషనర్ రేఖారాణి, అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా దీవెనకు ప్రభుత్వం ఉత్తర్వులు

వసతి దీవెన సహాయం లభించనుంది. వార్షిక ఆదాయం రూ. 2.50 లక్షలు లోపు ఉన్న పేద కుటుంబలందరికి ఈ పథకం వర్తిస్తుంది. అర్హులయిన విద్యార్థుల ఎంపిక చేపట్టాలని సంబంధింత శాఖలను ఆదేశిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.50,000/-విరాళం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి తూ.గో.జిల్లా రమణియ్యపేట,కిర్లంపూడి గ్రామానికి చెందిన యస్.రామారావు,సూర్యనారాయణమ్మ దంపతులు రూ.50,000/- విరాళంగా దేవస్థానం పిఆర్వో కొండలరావు కు అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం కార్తీక శుద్ధ ద్వాదశి నాడు వీరన్న,రాజమ్మ దంపతుల పేరున అన్నదానం జరిపించవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను పిఆర్వో కొండలరావు అభినందించారు.

# గీతం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ




సాగర్‌నగర్ : డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నివారణ దినం సంధ్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పధకం అధ్వర్యంలో శనివారం స్థానిక రుషికొండ పరిసర గ్రామాలలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాది నివారణకు ఎన్ఎస్ఎస్ ద్వారా వాలంటీర్లు గ్రామాలలో ప్రచారం చేయడం అభినందనీయ మన్నారు. వ్యాది రాకుండా అవగాహన కలిగి ఉండ టం, భారతీయ సంస్కృతిని అనుసరించడం ద్వారా ఎయిడ్స్ వంటి రోగాలు దరి చేరకుండా చూడవచ్చునన్నారు.

కార్యక్రమంలో సహయ ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ సి.హెచ్.మురళీ మోహన్, ప్రొఫెసర్ జి.వి.ఎస్.రాజ్ కుమార్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, ప్రోగ్రామ్ ఆఫీ సర్‌లు కె.ఎమ్.చిస్టి, డాక్టర్ బి.సూరి బాబు నాయక్, డాక్టర్ షేక్ షమ్‌సుద్దీన్, ఎస్.కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

# అందరినీ అలరించే మాయబజార్ ఉత్సవం



విశాఖపట్నం : ఎమ్.జి.ఎమ్.గ్రౌండ్స్, వుడా పార్క్ దగ్గర ఉ. 10 గం.ల నుండి రాత్రి 10 గం.ల వరకు విశాఖపట్నం 30 నవంబర్ 2019 :ఆన్య ఈవెంట్స్ యొక్క శృతి ఉప్పలపాటి విశాఖ పౌరులకు స్థానిక బ్రాండ్ల ఉత్పత్తులను పరిచయం చేయుటకు నగరంలోని స్వల్ప కాల వ్యవస్థాపకులు మరియు స్టార్ట్ అట్లు కొరకు ప్లే మార్కెట్ గా మాయ బజార్ సీజన్--1 ప్రారంభించారు. దీపావళి తర్వాత విశాఖపట్నం వాతావరణం అత్యంత ఆహ్లాదకరంగా మారు తుంది. అందుకే శృతి డిసెంబర్ మొదటి ఆదివారంను మాయ బజార్ సీజన్ 2 నిర్వహణకు ఎంచుకున్నారు. తమ కుటుంబ సమేతంగా అందరూ మాయ బజార్‌ను విచ్చేసి పిల్లలతో సంతోషంగా మరియు వినోదాలలో విహరించ వచ్చును. పిల్లలకు బాగా ఇష్టమైన సూపర్ హీరో నేపథ్యంలో ఫ్యాన్సీ డ్రెస్ ప్రదర్శనను కూడా ఆమె ఈ ఉత్సవంలో చేర్చారు. పిల్లలలో ఆరోగ్యకరమైన ఆహారం పట్ల ఇష్టతను ప్రోత్సహిం చుటకు పిల్లల కోసం లిటిల్ మాస్టర్ చెప్ పోటీలను కూడా మాయ బజార్ లో నిర్వహించుచున్నారు. ఈ కార్యక్రమానికి స్టార్ లైట్ న్యూట్రిషన్ నుండి పోషక నిపుణురాలు అంజలి డాంగే న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తారు. అంతేకాక పిల్లల పోషణకు సంబంధించి ఆమె మాట్లాడతారు. మాయ బజార్ లో విశాఖ వాసులకు షాపింగ్ అనుభూతితో పాటు భారత దేశం మరియు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణల లోని ఏకైక తెలుగు బ్యాండ్ కాప్రిసియో బ్యాండ్ అనుభవాన్ని అందించాలని శృతి ఆశిస్తున్నారు. గత ఏడాది నగరంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అన్ని వయో వర్గాల వారిని ఆనందంలో ముంచినది. అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. అంతేకాక ప్రప్రథమంగా కిడ్స్ బ్యాండ్ వి 4 ప్రదర్శిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ క్రిస్మస్ పండుగ వస్తున్న సందర్భంగా ఆసక్తికరంగా చేపట్టే కేకు మిక్సింగ్ కార్యక్రమాన్ని ఫ్రెష్ ఛాయిస్ వారిచే శృతి నిర్వహిస్తు న్నారు. కనుక ఈ ఆహ్లాదకరమైన ఆదివారంను పిల్లలు మరియు పెద్దలు అందరూ ఉదయం నుంచి సాయంత్రం వరకు మాయ బజార్ నందు విందు వినోదాలతో ఆనందంగా గడపవచ్చును. సంపూర్ణమైన వినోదాన్ని అందించే ఈ కార్యక్రమాన్ని కుటుంబాలు తప్పక చూడాలి.ఈ కార్యక్రమంలో స్పీకర్ శ్రీకరుణ, ఆర్గనైజర్ శ్రుతి ఉప్పలపాటి మరియు దివాకర్ అట్టాడ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు పాసులు కొరకు ఈ ఫోన్ నెంబర్‌ను 908096678661 సంప్రదించండి.

# బాట జంగాలపాలెంలో టీడీపీ గ్రామ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం



సబ్బవరం : పెందుర్తి నియోజకవర్గం టిడిపి సంస్థాగత ఎన్నికలు జరుగుతున్నాయి. అందులో భాగంగా సబ్బవరం మండలంలోని బాట జంగాలపాలెం గ్రామంలో టిడిపి గ్రామ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికలు సమన్వయ కమిటీ సభ్యులు సీనియర్ టిడిపి నాయకుడు బర్నికాన సాయినాథరావు (బాబూరావు) అధ్యక్షతన జరిగాయి. గౌరవ అధ్యక్షునిగా కాపుశెట్టి నర్సింహమూర్తి, అధ్యక్షునిగా పోతల శ్రీనువాసరావు, ఉపాధ్యక్షులు కాపుశెట్టి వెంకట్, కార్యదర్శులుగా పడాల వెంకట రమణ, గొర్లి నూకరాజు, పోలిపల్లి సూరిబాబు, డి.సూరిబాబు, కాపుశెట్టి సోమునాయుడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

యూత్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా పి.రాము, యూత్ అధ్యక్షులు నాగులాపల్లి దివాకర్, ఉపాధ్యక్షులుగా రాకాడా వీరవెంకట అప్పలరాజు, కార్యదర్శులుగా వాడపల్లి వెంకటవర్మ, రంగాల మజ్జిబాబు, పడాల వెంకటరమణ, తాడి బుచ్చన్న, తాడి వెంకటేశ్వరరావు ఎన్నుకున్నారు.మహిళా అధ్యక్షురాలిగా గొర్లి లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా జగన్ పరిపాలన



భీమునిపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహనరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి అయి నేటికి ఆరునెలలు నెలలు పూర్తి అయిన సందర్భంగా ఆయన మానిఫెస్ట్ లో ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజల ముందుకు తీసుకువచ్చినందుకు, ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకున్న ఏకైక నాయకుడు వై.యస్ జగన్మోహనరెడ్డి ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు క్యాంపు కార్యాలయం లో భీమిలి వై.యస్ ఆర్ యువజన, విద్యార్థి విభాగం అద్యక్షులు బింగి హరి కిరణ్ రెడ్డి, ఆర్.ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పం చుకున్నారు. జై జగన్ జై అవంతి అని జై జై లు పలి కారు. ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ జే. ప్రసాద్, జీరు వెంకటరెడ్డి, అక్కరమని మంగరాజు, పందిరి విజయ్, జీరు సుజాత, కొయ్య రామకృష్ణ, చిల్ల ప్రమీల్ల లక్ష్మణ రావు, పాసి స్వర్ణ లత, చిప్పాడ. వెంకటేష్, అప్పారావు, నాగేంద్ర, అప్పల నాయుడు, శివ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


రక్షణ మంత్రిత్వ శాఖ
నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)

ఇ-టెండరు ప్రకటన

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/సిఓఎన్/19-20/191**

1. ఒక సంవత్సరం కాల వ్యవధి కొరకు ఎన్‌డి (వి) వద్ద ఎండిఎస్ విభాగంకు డ్రై డక్స్ ఏరియా కోసం పర్యావరణ పరిరక్షణ సేవల నియామకం కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా డిజిటల్ సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **WWW.DEFPROC.GOV.IN** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 1,75,200/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. **ప్రి-బిడ్డు సమావేశం:** ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 02 డిసెంబరు 19/1030 గం.లకు **ఎండిఎస్ విభాగం వద్ద** టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.
4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **14 డిసెంబరు 19 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0203/1920** **డిజిఎమ్ (ఆర్‌పి)**


# ప్రేమ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని పి.కమలాభాయి పదవీ విరమణ



ప్రేమ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని కమలా భాయిని సన్మానిస్తున్న సభాధ్యక్షులు బుద్ధ శివాజీ, తదితరులు

విశాఖపట్నం : డాబాగార్డెన్స్ ప్రేమ సమాజములోని ప్రేమ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయినిగా పని చేయుచున్న పి.కమలాభాయి పదవి విరమణ సంద ర్భంగా శనివారం ప్రేమ సమాజము కార్య వర్గము వారు ఏర్పాటు చేసిన పదవి విరమణ సభలో సభాధ్యక్షులు బుద్ధ శివాజీ మాట్లా డుతూ జూన్ 15 1987 నుండి నేటి వరకు 33 సంవత్సరాలు పిల్లలకు ఉత్తమ విద్యను బోధించి, తన నిస్వార్థ సేవలను ప్రేమ సమాజము కార్యవర్గము నుండి అటు రాష్ట్ర ప్రభుత్వము నుండి ఉత్తమ ఉపాధ్యాయినిగా గుర్తింపు పొంది, అందరి మన్ననలు పొందిన కమలా భాయి పదవి విరమణ పదవికే కానీ సేవకు కాదని కొనియాడారు.

భవిష్యత్తులో తమ అమూల్యమైన సేవలను సమాజము అందించాలని తెలిపారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆమెకు సమాజము కార్యవర్గము వారు పూలమాల వేసి దుశ్శాలువ కప్పి బహుమతి, జ్ఞాపికలతో ఆమెను ఘనముగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె.జగదీశ్వర రావు, పూర్వ కరెస్పాండెంట్ ఎస్.సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.రామ లక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు పి.కృష్ణారావు, అధ్యాపక సిబ్బంది, పూర్వ అధ్యాపక సిబ్బంది ఆమె కుటుంబ సభ్యులు, ఆశ్రమవాసులు పాల్గొన్నారు.

# రెండేళ్ళు కష్టపడిండి, ఫ్యాక్టరీకి పూర్వ వైభవం తీసుకువస్తా

## గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల వనసమారాధనలో చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



చోడవరం : షుగర్ ఫ్యాక్టరీ నష్టాలు, ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కిం చేందుకు కార్మికులంతా కలసికట్టుగా రెండేళ్ళు పనిచేయాలని, ఫ్యాక్టరీకి పూర్వ వైభవం తీసుకువచ్చే బాధ్యత తనదని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. మండలంలోని గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలోని వినాయకుని ఆలయం వద్ద ఫ్యాక్టరీ వర్కర్సు గుర్తింపు యూనియన్ నాయ కులు శరగడం రాము నాయుడు, రాయి సూరిబాబు ఆధ్వ ర్యంలో శనివారం కార్తీక వనసమారాధన నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మశ్రీ మాట్లాడుతూ కార్మికులు, రైతులు తమకు రెండు కళ్ళు వంటివారని, వారి కష్టాలు తీర్చేందుకు, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. డిశెంబరు 6న ఫ్యాక్టరీ క్రషింగ్ జరిగేలోగా కార్మికులకు, రైతుల బకాయిలు చెల్లించేలా చూస్తానన్నారు. అంతకు ముందు కార్మిక యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలు తీసుకువెళ్ళారు. అనంతరం ఫ్యాక్టరీ ఎం.డి, వి.సన్యాసి నాయుడును, ఇటీవల పదవీవిరమణ పొందిన కార్మికులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ అధికారులతో పాటు స్థానిక వై.సి.పి నాయకులు ఏడువాక సత్యారావు, బొడ్డేడ సూర్యనారాయణ, మూడెడ్ల శంకర్‌రావు, పోతల ప్రకాష్, సూరిశెట్టి నాగదుర్గ గోవింద, కార్మిక యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు నిరంతర శ్రామికులు

- క్రీడలు నిర్వహించుకోవడం ప్రశంసనీయం
- నగరానికి రెండు మెగా ప్రాజెక్టులు
- విశాఖ ఎంపి ఎం.వి.వి.సత్యనారాయణ
- సెమీస్‌కు చేరిన ఆంధ్రప్రభ



విశాఖపట్నం: నగరాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర అత్యంత ప్రశంసనీయమని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి.సత్యనారాయణ కొని యాడారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో సిఎంఆర్ సౌజన్యంతో విస్టా సహకారంతో నిర్వహిస్తున్న జర్నలిస్టుల క్రీడా పోటీల్లో భాగంగా శనివారం నాటి క్రికెట్ మ్యాచ్‌లకు ఎం.పి.ఎంవివి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి ఎంవివి మాట్లాడుతూ జర్నలిస్టుల సహకారంతోనే తాను ఎంపీగా ఉన్నత స్థానాన్ని అధిరోహించ గలిగానన్నారు. బిల్డర్‌గా, పార్లమెంట్ సభ్యుడిగా తన ఎదుగుదలలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందన్నారు. జర్నలిస్టులు నిరంతర శ్రామికులని కొనియాడారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం గత 15 ఏళ్లకు పైగా క్రమం తప్పకుండా క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడలతో పాటు ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్ నిర్వహించుకోవడం వల్ల జర్నలిస్టులకు మానసిక ప్రశాంతతో పాటు మెరుగైన ఆరోగ్యం సాకారమవుతుందన్నారు. రూ.8వేల కోట్లతో నగరానికి మెగా మెట్రో రైలు ప్రాజెక్టుతో పాటు ఏలేశ్వరం జలాశయం నుంచి నగరానికి నీరు తరలించేందుకు ప్రత్యేక పైపులైను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆయా ప్రాజెక్టులకు జర్నలిస్టులు సహకారం అందించాలని ఎంవివి కోరారు. ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, రోటరీక్లబ్ విశాఖవాలీ ప్రెసిడెంట్ బాబ్జి, లీడర్ పత్రిక సంపాదకులు వి.వి.రమణ మూర్తి, సీనియర్ పాత్రికేయులు బులుసు ప్రభాకర్ శర్మ, పి.నారాయణ్ తదితరులు పాల్గొని జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. వీజెఎఫ్ చేపడుతున్న కార్యక్రమాలు అన్ని ప్రాంతాలకు ఆదర్శనీయమని వీరు కొనియాడారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఈనెల 25 నుంచి డిసెంబర్ 3 వరకు 18 అంశాల్లో జర్నలిస్టుల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ఫోటోగ్రాఫర్లు, వీడియో జర్నలిస్టులతో పాటు అందరికి ప్రాధాన్యత ఇచ్చామన్నారు. వీజెఎఫ్ కార్యదర్శి ఎస్.దుర్గారావు మాట్లాడుతూ అందరి సహకారంతోనే ఆయా కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నామన్నారు. ఈనెల 3వ తేదీన ఫైనల్స్ నిర్వహించడం జరుగుతుందని, అదే రోజు అతిధులు చేతులు మీదుగా విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తామన్నారు. ఈ సందర్భంగా అతిధులు కాసేపు క్రికెట్ ఆడి జర్నలిస్టులను ఉత్సాహపరిచారు. తదుపరి వీజెఎఫ్ కార్యవర్గం వారిని ఘనంగా సత్కరించింది. ఉదయం జరిగిన మ్యాచ్‌లో ఆంధ్రప్రభ సునాయాసంగా విజయం సాధించి సెమీఫైనల్స్‌కు చేరుకుంది. తదుపరి సాక్షి, విస్టా జట్ల మధ్య మరో మ్యాచ్ నిర్వహించగా, ఈనాడు, ఆంధ్రజ్యోతి జట్ల మధ్య ఉత్సా హంగా మ్యాచ్‌లు జరిగాయి. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఉమాశంకర్ బాబు, జి సాంబశివరావు, పి.భాస్కర్, సూర్య ప్రకాష్‌రావు, ఉపాధ్యక్షులు ఆర్ నాగరాజ్ పట్నాయక్, టి.నానాజీ, కోశాధికారి పిఎన్ మూర్తి, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గ సభ్యులు ఇరోతి ఈశ్వరావు, ఎమ్మెస్సార్ ప్రసాద్, వరలక్ష్మి, దొండా గిరిబాబు, పైలా దివాకర్, గయాజ్, మాధవరావు, శేఖర్ మంత్రి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక భవనంలో సచివాలయం కార్యాలయం ఏర్పాటును ఆపాలి

## ఉత్తర నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకు వినతిపత్రం అందజేసిన మహిళ సంఘ ప్రతినిథులు



కంచరపాలెం : జివియంసి 32వ వార్డు పరిధి ముస్లిం తాటిచెట్ల పాలెం వద్ద నున్న సాధికాన కల్యాణ మండప వెనుక ఉన్న సామాజిక భవానాన్ని జీవీఎంసీ అధికారులు సచివాలయం కార్యలయం ఎర్పాటు చేయడానికి ప్రయతిస్తున్నారని ఆరోపిస్తూ స్థానిక మహిళ సంఘ మహి ళలు శనివారం ఉదయం ఉత్తర నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ను ఆయన నివాసం వద్ద కలసి వినతి పత్రం సమర్పించారు. స్థానిక ప్రజల అవసరాల గురించి సామజిక భవనాన్ని నిర్మించారని ఇప్పుడు అదే భవనంలో సచివాలయం కార్యా లయం ఏర్పాటు చేయడం తగదన్నారు. ఈ మేరకు వినతిపత్రం స్వీకరించి మాజీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ఈ విషయాన్ని అధికారుల ధృష్టి కి తీసుకొని వెళ్లి సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం సమర్పించిన వారిలో వార్డు అధ్యక్షుడు కొయి లాడా వెంకటేష్, టీడీపీ కిషోర్, మరియు మహిళ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఏపీలో అరాచక పాలన సాగుతోంది

## మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

విశాఖపట్నం: ఆరు నెలలుగా ఆంధ్రప్రదేశ్‌లో అరాచక పాలన సాగుతోందని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా ముఖ్యమంత్రి, డీజీపీ వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. శనివారం ఇక్కడ మీడియాతో మాట్లాడిన ఆయన.. అమరావతి సందర్శనకు వెళ్లిన ప్రతిపక్ష నేత చంద్రబాబుపై జరిగిన దాడి ఘటనపై గవర్నర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు సాధ్యం కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు.

# విజయభాను సంపాదకీయం

## పెరుగుతున్న ప్రమాదాలు

దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్య పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వశాఖ విడుదల చేసిన రోడ్డు ప్రమాదాల నివేదిక- 2018 ఇదే వాస్తవాన్ని చాటిచెబుతున్నది. గతంలో వలె తమిళనాడు, మధ్యప్రదేశ్ ప్రథమ, ద్వితీ య స్థానాల్లో నిలిచాయని కేంద్ర నివేదిక తెలియజేయటం గమనార్హం. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో తెలంగాణ 8వ స్థానంలో నిలిచింది. కొన్నేండ్లుగా రాష్ట్ర పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం, ముఖ్యంగా నగరాల్లో చేపడుతున్న ప్రత్యేక చర్యల నేపథ్యంలో కూడా తాజా గణాంకాలు భీతిగొలిపేవిగానే ఉన్నాయి. ఈ ఏడాది తెలంగాణలో 6,051 రోడ్డు ప్రమాదాలు జరిగితే, ఇందులో జాతీయ రహదారులపై 2,064, రాష్ట్ర రహదారులపై 1,165 ప్రమాదాలు జరిగాయని కేంద్ర నివేదిక తెలిపింది. ఈ ప్రమాదాల్లో రాష్ట్రవ్యాప్తంగా 6,603 మంది ప్రాణాలు కోల్పోగా, హైదరాబాద్‌లోనే 2,846 మంది చనిపోయారు. ఈ మధ్యనే హైదరాబాద్ నగరంలో జరిగిన రోడ్డుప్రమాదాలు ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. మాదాపూర్‌ఫ్లై ఓవర్‌పై అతివేగంతో దూసుకుపోయిన కారు రోడ్డుపై పడి ఓ మహిళ చనిపోయింది. మరో ఘటనలో రాంగ్‌రూట్‌లో దూసుకుపోయిన కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో ఓ ఐటీ ఉద్యోగి ప్రాణాలు కోల్పోగా మరో మహిళా ఉద్యోగి తీవ్రగాయాలతో ప్రాణాపాయ స్థితిలో దవాఖానలో చికిత్స పొందుతున్నది. ఈ రోడ్డు ప్రమాదాల్లో అతివేగంతో వాహనాలు నడిపినవారితో పాటు, ఏ సంబంధం లేని రోడ్డు ప్రయాణికులు కూడాప్రాణాలు కోల్పోతున్న తీరు పెద్ద విషాదం. ఆధునికాభివృద్ధికి రోడ్డు రవాణా వ్యవస్థలను సంకేతంగా భావిస్తారు. ఎంత నాణ్యతతో కూడి న రోడ్డు రవాణా రహదారులు విస్తరించి ఉంటే అంతగా అభివృద్ధి చెందినదని చెబుతారు. గత రెండు దశాబ్దాలుగా ఆధునికాభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు, రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నాయి. పల్లెలను పట్టణాలతో అనుసంధానం చేస్తున్నారు. రవాణా సౌకర్యాలతో వర్తక వాణిజ్యాలను వృద్ధిపరుస్తూ ఆధునికాభివృద్ధికి బాట లు వేస్తున్నారు. అయితే రోడ్డు ప్రమాదాలు కూడా అదేస్థాయిలో పెరిగిపోతున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. దేశంలో సగటున గంటకు 55 ప్రమాదాలు జరుగుతున్నాయి, 17 మంది చనిపోతున్నారు. దేశవ్యాప్తంగా రోజుకు సుమారు 400 మంది మృత్యువాత పడుతున్నారు. ఈ ప్రమాదాలన్నింటికీ ప్రధాన కారణం రోడ్డు నియమ నిబంధనల పట్ల అవగాహన లేకపోవటమే. రాంగ్‌రూట్‌లో వాహనం నడుపటం, సిగ్నల్ అతిక్రమించ డం, అతివేగం, మద్యం తాగి లేదా, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ నడుపటం వంటివి ప్రమాద హేతువులని అధ్యయనాలు తెలుపుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా ఆశించిన ఫలితాలుండటం లేదు. రోడ్డు నియమాలు అతిక్రమించినవారిపై భారీ జరిమానాలు, జైలుశిక్షలు విధిస్తున్నా ప్రమాదాల జోరు తగ్గకపోవటానికి కారణం ప్రధానం నియమాలు పాటించే సోయి సమాజంలో లేకపోవటమే. ప్రమాదం జరిగి మనిషి ప్రాణాలు కోల్పోగానే రోడ్డు నిర్మాణ తీరు, నిర్వహణా లోపాలను ఎత్తిచూపటంలో చూపుతున్న ఆసక్తి, నిబంధనలు పాటించటంలో చూప కపోవటం విషాదం. మైనర్లు ద్విచక్ర వాహనాలు, కార్లు అతివేగంతో నడుపుతూ ప్రమాదాలకు కారణమైన ఘటనలు అనేకం. రాష్ట్ర పోలీసులు వాహనాలు నడుపుతున్న మైనర్లకు, వాహన యజమానులైన తల్లిదండ్రులకూ అవగాహనా కార్యక్రమాలను చేపట్టడంతోపాటు, ప్రమాదాల పర్యవసానాలను తెలుపుతూ చైతన్యం పెంచుతున్నారు. ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రప్రభుత్వం ఈ ఏడాది సెప్టెంబర్ ఒకటిన కొత్త మోటారు వాహన చట్టాన్ని తీసుకొచ్చింది. రోడ్డు నిబంధనల అతిక్రమణలకు భారీ జరిమానాలతో పాటు శిక్షలను కూడా పెంచింది. దీనిపై కొన్ని విమర్శలున్నా ఈ చట్టం వచ్చిన తర్వాత రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గిన వాస్తవాన్ని గుర్తించాలె. పుదుచ్చేరిలో 31 శాతం, ఉత్తరాఖండ్ లో 22 శాతం, గుజరాత్‌లో 14 శాతం, బీహార్, ఉత్తరప్రదేశ్‌లో 10 శాతం ప్రమాదాలు తగ్గాయి. యూరప్ దేశాలకన్నా మన దేశంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగటానికి నిబంధనలు పాటించకపోవటం, బాధ్యతారాహిత్యమే ప్రధానకారణం. మోటారు వాహనం అతివేగాన్ని నియంత్రించి, వాహనం నడుపుతున్నవారిని హెచ్చరించే ఒక స్మార్ట్ ఎక్లిప్స్ అనే పరికరాన్ని కేరళ రాష్ట్రంలో ఈ మధ్యనే అభివృద్ధి చేశారు. పరిమితికి మించి వేగంగా వాహనం వెళ్తున్నట్లయితే వెంటనే ఈ పరికరం వాహన డ్రైవర్‌ను హెచ్చరిస్తుంది. అలాగే వాహనం ఇంజిన్‌ను అది నిలిపివేస్తుంది. ఈ స్మార్ట్ ఎక్లిప్స్ అభివృద్ధి కోసం 140 కోట్ల విదేశీ పెట్టుబడులు కూడా సమకూరాయి. స్మార్ట్ ఎక్లిప్స్ కోసం వంద దేశాల నుంచి ఆర్డర్లు వచ్చాయంటే ఆ పరికరం పనివిధానం ఎంత ఉపయోగకరమో ఊహించుకోవచ్చు.

# చట్టమా... నీవేమైనా మా చుట్టమా ?

**ఓ అయేషా... ఓ నిర్భయ... ఇప్పడుప్రియాంకారెడ్డి?**

- చట్టాలెన్ని చుట్టాలై వచ్చినా...
- మహిళలకు మీకు మేమున్నామంటూ మీరంతా భరోసా ఇచ్చినా...
- పసికందుల నుండి, పండు ముసలి వరకు ఆడది అంటే మీకు అంత అలుసా...

స్త్రీని మీరంతా చూసేది శృంగార వస్తువుగానా, 72 ఏళ్ళ స్వాతంత్ర్యం మనల్ని ఎక్కడికి తీసుకెళ్ళింది. అంతరిక్షాలకు వెళుతున్నామని ఆనందపడాలో...ఇంకా అంగట్లో బొమ్మలుగా, ఇలా నడిరోడ్డున అవమాన పడుతున్నామని బాధపడాలా.. పదిమందికి ప్రాణం పోసిన వృత్తిని ఎంచుకున్నా నిర్భయ తన జీవితాన్ని కర్పూర దీపంలా కరిగినా పదిమంది అభాగ్యుల పాలిట ఓ చట్టమై నిలిచినా ఇంకా ఆ ఘటన మరువక మునుపే నడిరోడ్డున ఓ అభాగ్యురాలికి నిస్సహాయురాలిగా అదే తరహాలో మళ్ళీ అవమానమా...? 9నెలలు బిడ్డను మోసి ఈ సృష్టికే జీవం పోస్తున్న ఈ స్త్రీమూర్తులు బడిలో, గుడిలో, బస్టాండుల్లో... బజార్లలో... చివరికి ఇంట్లో కూడా భద్రత కరువై మౌనంగా రోధిస్తుంటే 9 నెలలు పసికందుల నుండి పండు ముదుసలుల వరకు తమ మాన ప్రాణాలను కాపాడుకొనేందుకు అవస్థలు పడుతుంటే ఎక్కడికి పోతుంది ఈ సమాజం. ఏమైపోతున్నది ఈ మానవత్వం. ఓ బాపూ మళ్ళీ నువ్వే రావాలి, మా పై జరిగే ఈ అన్యాయం చూడాలి. ఎందుకు తెచ్చావీ స్వతంత్ర్యం. సత్యాగ్రహమంటూ తెల్లవాళ్ళకి గుండె చూపి మీరు తెచ్చిన ఈ స్వాతంత్ర్యం నీవు కన్న కల అర్ధరాత్రెందుకు, పట్టపగలే నడిరోడ్డున ఇలా నడవలేకపోతుందే. కొవ్వెక్కిన చెత్తకుక్కలు... కామంతో కళ్ళు మూసుకుని పోయిన కామాంధులు. 9 నెలలు పసికందుని కూడా నలిపి పారేస్తుంటే కన్నతండ్రులు కూడా కసాయిగా, అన్యాయంగా అమ్మాయిలను అనుభవించేస్తుంటే, బడి, గుడి, బజార్లలో కొవ్వెక్కి కూర్చున్న కామాంధులు అమాయికరాళ్ళందెరినో నలిపి పారేస్తుంటే... చట్టాలెన్ని చుట్టాలై వచ్చినా... రక్షణ వ్యవస్థలన్నీ మనచుట్టూ అల్లుకుంటున్నా... రాజధాని నడిరోడ్డున అవమాన పడ్డ ఓ మగువ... భరతమాత, భూమాతల సాక్షిగా అదే తరహాలో మరో ప్రియాంక. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువుంటారంటారే. మాతృదేవోభవ అంటూ మనమంతా పూజిస్తున్నామే... మాతృస్వామిక కుటుంబాలలో స్త్రీ శక్తులను కొలుస్తున్నామే అలాంటి మన భారతదేశంలో నడిరోడ్డున ఇలా నిస్సహాయంగా అమాయకురాళ్ళందెరో కాలి బూడిదైపోతున్నారే.

చరిత్ర తిరగరాస్తే రుద్రమ్మ పుట్టింది, ఝాన్సీ కత్తి తిప్పింది. ఓ మగువ ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురుచూసి మోసపోకుమా? నిజము తెలిసి నిదురుపోకుమా... చట్టాలన్నీ చుట్టాలైనా... నీ చుట్టానిన్న రక్షణ వ్యవస్థలు పనిచేస్తున్నా, ఎవరేమన్ననూ తోడురాకున్ననూ ఒంటరిగా పో...నీవు పో... నీ దారి నీదే సాగిపో.. నీ గమ్యం చేరుకో... నీ గుండెల్లో ధైర్యాన్ని నింపుకో...

నీ నీడే నీకు తోడంటూ ముందుకు సాగిపో... మునుముందుకు సాగిపో... నీ అందం కొరుక్కు తినాలంటూ చూస్తున్న తోడేళ్ళ ఆకలికి బలిపసువైపోకుండా... అమాయకంగా.. నిస్సహాయంగా... నడిరోడ్డున



అవమానపడకుండా... నీ ఆర్తనాదాల ఘోషాలు వినే సమయం దొరకని నాథుల సహాయం కోసం ఎదురుచూడకుండా... మాయమాటల మొసళ్ళ మృగాళ్ళ కోరలకు బలిపసువవి కాకుండా... నడిరోడ్డున వివస్త్రవై మౌనంగా కన్నీరు కార్చకుండా... అమాయకంగా అన్యాయంగా నీ పై పడి కొరుక్కు తినాలనుకొనే కామాంధులు కోరలకు బలపసువైపోకుండా... నడిరోడ్డున నిస్సహాయంగా కాలిబూడిదైపోకుండా... సాగిపో... సునాయాసంగా సాగిపో... పదండి ముందుకు.. పదండి.. తోసుకు చుట్టాలై వస్తున్న చుట్టాలన్నీ చెరిపేద్దాం... న్యాయదేవతకు గంతలు కట్టినా... న్యాయమిదే నంటూ చెప్పేద్దాం. గీత సాక్షిగా నీ తలగీతలనే మార్చేద్దాం... నడిరోడ్డున నీకు జరిగిన అవమానానికి... నడిరోడ్డున హంతకులకు ఉరితీసేద్దాం... కనిపించని నాల్గవ సింహం సాక్షిగా ఎన్‌కౌంటర్ చేసేద్దాం.. మా న్యాయమిదేనంటూ చాటి చెప్పేద్దాం.

**... హర్షవల్లి**

**సంఘ సేవకురాలు, సాయిసరిగమప వ్యవస్థాపక అధ్యక్షురాలు**

# ఇంటి స్థలాల గుర్తింపు వేగవంతం చేయాలి

## ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు

అచ్యుతాపురం : పేదలకు పంపిణి చేసే ఇంటి స్థలాల గుర్తింపు వేగవంతం చేయాలని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు రాజు) అధికారులను అదేశించారు. శనివారం ఆయన స్థానిక మండల కార్యలయంలో ఇంటి స్థలాల భూ సేకరణ పై అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆర్‌డిఓ సీతారామా రావు ,తహశీల్దార్ నారాయణరావు, ఆర్‌ఐ రమణ తదితరులు ఉన్నారు.



# ఆరు నెలల పాలనలో పారదర్శకతను చూపారు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేపట్టి నేటితో ఆరు నెలల పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే మల్లాది విష్ణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడలోని పార్టీ కార్యలయంలో కార్యకర్తల సమక్షంలో విష్ణ కేక్‌ను కట్ చేశారు. మల్లాది విష్ణ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను ప్రజల డోర్ వద్దకే తీసుకెళ్లిన వ్యక్తి వైఎస్ జగన్ అని పేర్కొన్నారు. ఈ ఆరునెలల పాలనలో పారదర్శకత చూపిస్తూ వందకు వంద మార్కులు సాధించారని కొనియాడారు. రాష్ట్రాన్ని అవినీతిమయంగా మార్చాలనే ఉద్దేశంతో వైఎస్ జగన్ అవినీతిపై యుద్ధం ప్రకటించారని పేర్కొన్నారు. విద్య, వైద్యం,వ్యవసాయం ఇలా అన్ని రంగాలకు పెద్ద పీఠ వేశారని అభిప్రాయపడ్డారు.

# కవి సమయం

## శిరస్మరణీయుడు

ఇదేం కర్మమో!
సృష్టి మర్మమో!
మట్టైపోయావు
మేధావియైన
ఓ మహామనిషి
నీ జ్ఞాపకాల సంతతి మిగిల్చిపోయావు
ఓ మహామనిషి-నీవు శిరస్మరణీయుడవు ...॥ఇదేం॥
సిరి-పురం సంతతిలో స్వామీ!...అప్పల నామదేయుడవై జన్మించె
సరాళి-పురంన ఉపాధ్యాయుడవై,
విజ్ఞాన సంపద విత్తనాలు
విస్తీర్ణముగా వెదజల్లినావు
దేశ-దేశాలలో నీ శిష్యులు
మహావృక్షాలై - ఫల సంపదలు అందిస్తుంటే;
అందుకోలేనంత సుధీర తీరాలకు ఎగసినావు
ఓ మహామనిషి- నీవు శిరస్మరణీయుడవు... ॥ఇదేం॥
'కన్నీటి పర్వం' అంటే ఎమిటో!
నీ మరణం రోజు తెల్పావు
'తీపి-చేదు జ్ఞాపకాలు'
నీ కడుమ రోజు తెల్పావు
నన్నుమైమరచి మీ జీవితాలు
వరవడి దిద్దుకొమ్మని
నీ ముక్కడుము రోజు తెల్పావు
ఓ మహామనిషి-నీవు శిరస్మరణీయుడవు... ॥ఇదేం॥
ఎంత వారైనా!... ఎందులోనైనా!
నీకు సాటి లేరు ఎవ్వరు!
నిన్ను సలాం కొట్టవల్సిందే!
అలాంటిది... మట్టైపోయావు
ఓ మహామనిషి - నీవు శిరస్మరణీయుడవు... ॥ఇదేం॥

...కవితా రచన
యల్.సిద్ధూ

# పంచాంగం


మాసం : మార్గశిర; తిథి : శుద్ధ పంచమి రా.7.53; ఉత్తరాషాడ ఉ.11.09; ప.వ.3.25ల 5.07.

**ఆదివారం 01-12-2019**

**మేషం:** నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగుతాయి. స్త్రీలకు సంపాదన పట్ల ఆసక్తి, చుట్టుపక్కల వారి ప్రోత్సాహం లభిస్తుంది.స్త్రీలకు తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదుర్కొనక తప్పదు. **వృషభం** : రాజకీయాల్లో వారి కార్యక్రమాలు వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవుతారు. మీ సరదాలు కోరికలు వాయిదావేసుకోవాల్సివస్తుంది భాగస్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన కలిగిస్తుంది. **మిథునం** :వ్యాపారాల్లో గణనీయమైన పురోభవృద్ధి సాధిస్తారు. భార్యాభర్తల మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తుతాయి. కలప, సిమెంట్, ఇసుక రంగాలలో వారికి లాభదాయకం. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వహిస్తారు. దీర్ఘకాలిక పెట్టుబడులు, కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. స్త్రీలకు ఆహార, ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తి కొనుగోలు వ్యవహారాలకు అనుకూలం. ఖర్చులు బాగా పెరిగే ఆస్కారం ఉంది. ధన వ్యయంలో ఏకాగ్రత అవసరం. **సింహం** : బ్యాంకు పనుల్లోను, వాహనం నడుపు తున్నప్పుడు ఏకాగ్రత వహించండి. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఒక శుభకార్యాన్ని ఘనంగా నిర్వహిస్తారు. స్త్రీల, ఆరోగ్యం క్రమంగా మెరుగు పడుతుంది. ఆదాయ వ్యయాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఆత్మీయులను కలుసుకుని మీ బాధలు చెప్పుకోవాలనిపిస్తుంది. **కన్య** :కోర్టు వ్యవహారాలు పరిష్కరించబడుతాయి. **తుల** : ఏజెంట్లు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మిశ్రమ ప్రతిఫలంగా ఉంటుంది. మిమ్ములను చిన్నచూపు చూసిన వారే మీ ఔన్నత్యాన్ని గుర్తిస్తారు. తొందరపాటు నిర్ణయాల వల్ల నష్టపోయే ఆస్కారం ఉంది. **వృశ్చికం** : స్త్రీలకు ఏ విషయంలోను మనస్థిమితం అంతగా ఉండదు. కుటుంబీకుల మధ్య అనురాగవాత్సల్యాలు పెంపొందుతాయి. నిరుద్యోగులు భేష జాలకు పోకుండా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఉత్తమం. మీ సంతానం చదువుల కోసం ధనం బాగా వెచ్చిస్తారు. మీరు ఎవరికీ ఎటువంటి హామీలు ఇవ్వడం శ్రేయస్కరం కాదు. **ధనుస్సు** : ఉద్యోగస్తులు తోటివారితో విందులు, శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఇతరులపై ఆధారపడటం మంచిది కాదని గమనించండి. మీ సంతానం పై చదువులు, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతత్రతా సహాయం ఆర్థిస్తారు. **మకరం** : వృత్తి, ఉద్యోగ విషయాల్లో అందరితో స్నేహంగా ఉండే ప్రయత్నం చేయండి. **కుంభం** : ఉద్యోగస్తులకు కొత్తగా వచ్చిన అధికారులతో సత్సంబంధాలు నెల కొంటాయి. ఖర్చులు ఊహించినవి కావడంతో ఇబ్బందు లంతగా ఉండవు. ఉపా ధ్యాయులు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కా రమవుతాయి. **మీనం** : బ్యాంకు చెక్కులు ఇచ్చే విషయంలో పునరాలోచన మంచిది. కుటుం బీకుల మధ్య స్వల్ప విషయమే చిలికి చిలికి గాలి వానలా మారు తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు ఉంటాయి.

# భక్తుల పాలిట పెన్నిధి కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి

## సంకీర్తన



శ్రీఆంజనేయస్వామి భక్తులపాలిట పెన్నిధి. నిత్యం రామ ధ్యానంలో వుండే ఆయనను స్మరిస్తే అన్ని రకాల భూత, ప్రేత, పిశాచ భయాలను పోగొడతాడు. ధ్యానముద్రలో స్వయంభువుగా వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి అవతరించిన క్షేత్రమే హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్ ఆలయం. వందల ఏళ్ల నుంచి భక్తులను దీవిస్తూ ధ్యానముద్రలో వున్న అంజ నాసుతుని దర్శనాన్ని చేసుకుంటే అన్ని రకాలుగా మంచి ఫలితాలు లభిస్తాయి.

ముఖ్యంగా సంతానం లేనివారు స్వామిని దర్శించి నిండుమనస్సుతో ప్రార్థిస్తే సంతానం కలుగుతుందని పెద్దలు చెబుతారు.

రెండో ప్రతాపరుద్రునికి దర్శనం..

క్రీ.శ. 1148లో కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించే రెండో ప్రతాపరుద్రుడు వేటాడుతూ అలసి ఇక్కడ ఒక రాయిపై విశ్రమిస్తాడు. కాసేపటికి అతనికి పులి గాండ్రింపు శబ్దాలు వినిపించడంతో అప్రమత్తుడ్కై విల్లంబులు ధరించి అక్కడకు వెళుతాడు.

అక్కడ ఏమి కనిపించకపోవడంతో తిరిగి రాయి వద్దకు వస్తాడు. మళ్లీ పులి గాండ్రింపు వినరావడంతో తిరిగి గాలిస్తాడు. అప్పుడు కూడా ఎలాంటి జంతువు కనిపించలేదు. అదే సమయంలో రామశబ్దం రావడంతో చేతులు జోడించి ఆ అద ృశ్యమూర్తిని ప్రార్థిస్తాడు. ధ్యానం చేస్తే దర్శనమిస్తానని ఆ మూర్తి స్వరం వినిపిస్తుంది. దీంతో రాజు అక్కడ ఏకాగ్రతతో ధ్యానం చేస్తాడు. కొద్దిసేపటికి ఇక లే నాయనా అంటూ స్వరం వినిపించడంతో రాజు కళ్లు తెరిచి ఆ శబ్దం వచ్చిన చోట వెతకగా ధ్యానాంజ నేయస్వామి విగ్రహం లభ్యమైంది.

పరమానందభరితుడ్కైన రాజు ఆ విగ్రహానికి పూజలు చేసి కోటకు తిరిగి వెళ్లిపోతాడు. ఆ రాత్రి కలలో స్వామివారు అతనికి ప్రత్యక్షమై తనకు ఆలయం నిర్మించమని ఆదేశిస్తారు. స్వామి అనుజ్ఞ ప్రకారం ఆలయాన్ని నిర్మించినట్టు చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి. స్వామివారిని అనం తరం కాకతీయ రాజులందరూ ఇష్టదైవంగా పూజించడంతో క్షేత్ర మహిమ అన్ని ప్రాంతాలకు వ్యాపించడంతో భక్తులు వేల సంఖ్యలో స్వామి దర్శనానికి వచ్చేవారు.

స్వామివారే హెచ్చరించారు..

17వ శతాబ్దంలో గోల్కొండ సామ్రాజ్యాన్ని మొగల్ పాలకుడు ఔరంగజేబ్ స్వాధీనం చేసుకున్నాడు. అతని సైన్యంలోని కొందరు ధ్యానాంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకొని ఆలయాన్ని ధ్వంసం చేసేందుకు యత్నిం చారు. అయితే స్వామి దివ్యశక్తితో వారు విజయం సాధించ లేకపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఔరంగజేబ్ స్వయంగా దాడికి దిగాడు. ఈ క్రమంలో ఆలయం వద్దకు చేరుకోగా ఆలయం నుంచి పెద్ద స్వరంతో 'మందిర్ తోడ్‌నా హైతో పహలె తుమ్ కరో మన్‌ఘట్'(ఆలయాన్ని ధ్వంసం చేయాలనుకుంటే మనస్సును గట్టిగా చేసుకో) అని పలికింది. దీంతో ఔరంగజేబ్ తనకు కనపడమని కోరగా తాటిచెట్టు కంటే ఎత్తైన రూపం కనిపించడంతో అతను భీతిల్లి వెనుదిరిగాడు. కరో మన్‌ఘట్ అన్న పేరే కర్మన్‌ఘాట్‌గా మారింది.

నిత్యపూజలు

స్వామివారి ఆలయంలో నిత్యపూజలు జరుగు తుంటాయి. రోజూ వందలాది మంది భక్తులు స్వామి వారి దర్శనం కోసం వస్తుంటారు. ఈ ఆలయ ప్రాంగణంలో పలు ఉపాలయాలను నిర్మించారు.

ప్రశాంతమైన వాతా వరణంలో వుండే ఆలయంలో స్వామివారి మూలవిరాట్ విగ్రహాన్ని దర్శించుకుంటే మనసుకు ప్రశాంతత చేకూరు తుంది. కొత్తగా కొనుగోలు చేసిన మోటార్ వాహనాలకు ఇక్కడ పూజ చేయిం చడం సంప్రదాయం. నిత్యం అనేక వాహనాలకు శకట పూజ జరుగుతుంది.

ఇలా చేరుకోవచ్చు

హైదరాబాద్ నగరంలోని ఇన్నర్ రింగ్‌రోడ్డు సమీపంలో ఆలయం వుంది. దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్‌ల నుంచి చేరుకోవచ్చు.

మీర్‌పేట్, జిల్లెల్లగూడ, నాదర్‌గుల్, ఆర్.ఎన్.రెడ్డినగర్...తదితర శివారు ప్రాంతాలకు వెళ్లే సిటీ సర్వీసులు కర్మన్‌ఘాట్ మీదుగానే వెళుతాయి.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## అవంతీ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఐదు రోజులు శిక్షణ

భీమునిపట్నం : తగరపువలస అవంతీ ఇంజనీరింగ్ కళాశాలలో ఆటో మిషన్ ఎనీవేర్ అనే అంశం పై ఐదు రోజులు నిర్వహించారు.



విశాఖ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన ఆర్పీలు తమ ఉద్యోగం వయో పరిమితి 40 సంవత్సరాల నుంచి 60 సంవత్స రాలకు పెంచి మమ్మల్ని ఆదుకోమని కోరడంతో ఈ విషయం గౌరవ ముఖ్యమంత్రి వర్యులు సీఎం మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డాక్టర్ విజయప్రసాద్ మళ్ళ.

## రాయపురాజుపేటలో భక్తి శ్రద్ధలతో నాగులచవితి పూజలు

చోడవరం : మండలంలోని రాయపు రాజుపేట గ్రామంలో భక్తి,శ్రద్ధలతో నాగుల చవితి పూజలు నిర్వహించారు. ఈ ఏడాది నాగుల చవితి రోజున గ్రామానికి చెందిన వ్యక్తి కొణతాల అప్పలకొండ పాముకాటుకు గురై మరణించడంతో గ్రామం మొత్తం నాగుల చవితి వేడుకలకు దూరంగా ఉన్నారు. శనివారం మార్గశిరమాసం చవితి సందర్భంగా గ్రామస్తులంతా నాగులచవితి పండుగను సామూహికంగా నిర్వహించారు. కుటుంబ సమేతంగా పుట్టవద్దకు ఊరేగింపుగా చేరుకుని నాగేంద్రునికి పూజలు చేశారు. గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రాయపురాజుపేటలో పుట్టవద్ద సామూహిక పూజలు చేస్తున్న మహిళలు

## సాగు భూముల కోసం సీపీఐ నిరంతర పోరాటాలు

### సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణమూర్తి




మాట్లాడుతున్నసీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి

నర్సీపట్నం : నర్సీపట్నం, చుట్టుపక్కల మండలాల్లో సిపిఐ పార్టీ పేద ప్రజలకు సాగు భూముల కోసం పోరాటాలు నిర్వహించిందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి అన్నారు. శనివారం నర్సీపట్నం కృష్ణాపేలస్‌లో నర్సీపట్నం చుట్టుపక్కల మండలాల కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఈ ప్రాంతం ఉద్యమాలకు నిలయమన్నారు. ఈ ప్రాంతంలో నర్సీపట్నం కేంద్రంలో పార్టీ కార్యాలయం నిర్మించాలని గత దశాబ్ధకాలంగా ప్రయత్నం జరిగిందని, దీనిలో భాగంగా 200 గజాల స్థలాన్ని కొన్నామన్నారు. ఈ స్థలంలో పార్టీ కార్యాలయ నిర్మాణాన్ని చేపట్టాలని, దీనికి ఈ ప్రాంత ప్రజలంతా సహకరించాలని కోరారు. మన జిల్లాలోనే పాండ్రంగి గ్రామంలో జన్మించి, ఇక్కడే పెరిగి విశాఖ మన్య ప్రాంతంలో గిరిజనుల హక్కుల కొరకు బ్రిటిష్ వారితో గెరిల్లా పోరాటాలు నిర్వహించారన్నారు. విశాఖ జిల్లాకు అల్లూరి పేరు పెట్టాలని, జయంతి వర్ధంతులను ప్రభుత్వమే నిర్వహించాలని సిపిఐ పోరాటం చేసిన తర్వాతే విప్లవ వీరుడు వర్ధంతి, జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తుం దన్నారు. ఆ విప్లవ వీరుని పేరును సార్ధకం చేసే విధంగా పార్టీ కార్యాలయం పేరు అల్లూరి సీతారామరాజు భవన్‌గా నామకరణం చేసి భవనం నిర్మించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ గొడ్డేటి దేముడు రెండు సార్లు ఎమ్మెల్యేగా చేసి నిరాడంబర జీవితాన్ని గడిపారన్నారు. ఆయన పేరు మీద ఒక మీటింగ్ హాల్ కూడా నిర్మిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్‌వి.జగ్గారావు, రాముడు, జి.గురుబాబు, డిసిహెచ్.రాజుబాబు, ఆర్.దొరబాబు, తాతబ్బాయి, కొండలరావు, రుత్తల బుజ్జి, భవానీ, మేకా సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

- ప్రజలు వద్ద నుండి విశేష స్పందన
- ముఖ్యఅతిథిగా అనంత్ జగన్నాధ్ హాజరు

పరవాడ : పరవాడ మండలము వాడచీపురుపల్లి ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో ఎన్టీపిసి సియస్ అర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టీపిసి సినియర్ మేనేజర్ అనంత్ జగన్నాధ్ హాజరై ఆయన చేతులు మీదగా ఈవైద్య శిభిరాన్ని ప్రారంభించారు. వైద్యాధికారులు 207మంది రోగులుకు తనిఖీలు చేసి మందులు ఉచితంగా సరఫరా చేశారు. ప్రసూతి వైద్యనిపుణులు డాక్టర్ ఎమ్. నాగసౌజన్య గైనకాలజిస్టు కెజిహెచ్ మరియు డాక్టర్ పి.వాసంతి గైనకాలజిస్టు వీరు 32మంది స్త్రీలు ప్రసూతికు సంబందించిన సేవలు, స్త్రీలుకు సంబంధించిన వ్యాధులకు చికిత్స చేశారు. పిల్లలువైద్యనిపుణులు డాక్టర్ అర్ బార్గవ్ 44 మందిపిల్లలుకు పరిక్షీలు జరిపి వైద్యసేవలు అందించారు. చర్మ వైద్యనిపుణులు డాక్టర్ అర్.సిందుడా మరియు డాక్టర్ ఉషాప్రవడా 53మందికి పరిక్షీలు జరిపి వైద్యసేవలు అందించారు. వాడచుపురుపల్లి ప్రాధమిక అరోగ్యకేంద్రం వైద్యిదికారి డాక్టర్ వెంకటరమణ 78 మందికి వైద్యసేవలు అందించి, శిబిరంను సమన్వయ పరిచారు.



ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ డివైమేనేజర్ కె.ప్రకాష్ రావు,అజయ్ చంద్ర, ఎమ్‌పిహెచ్‌ఇఒ, వైద్య సిబ్బంది మరియు అశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వామ్యం కావాలి



విశాఖపట్నం: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రతీ ఒక్కరు భాగస్వామ్యం కావాలని పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం సిద్ధిస్తుందని జీవీఎంసీ యూసీడీ విభాగం ప్రోజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ యాదగిరి శ్రీనివాసరావు అన్నారు. శనివారం సాయంత్రం ద్వారకానగర్‌లోని హోటల్ బుద్ధిల్‌పార్కులో చైతన్యస్రవంతి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చిలకపేట ఏరియాలో జి.అరుణ అనే మహిళ తడి, పొడి చెత్త విభజన, చెత్తతో ఎరువులు తయారు చేసి మొక్కలు పెంచే కార్యక్రమం చేపట్టడాన్ని గుర్తించిన చైతన్య స్రవంతి ఆమెను అభినందిస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. చెత్త విభజనకు ప్రత్యేక బిన్స్‌ను కూడా ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో విశాఖపట్నం అత్యుత్తమ ర్యాంకు సాధించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. తడి, పొడి చెత్త నుండి కంపోస్ట్ తయారు చేయడంపై దృష్టిసారించాలని ఈ ఎరువు కొనేందుకు జీవీఎంసీ సిద్ధంగా ఉందన్నారు. చైతన్యస్రవంతి అధ్యక్షురాలు డాక్టర్ శిరీన్ రహమాన్ మాట్లాడుతూ తడి-పొడి చెత్త విభజన 2015 నుండి మొదలైందని ఈ కార్యక్రమం నిరంతరం సాగుతోందని వెల్లడించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రజలను భాగస్వామ్యం చేయ డంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తొలి నుండి చైతన్యస్రవంతి ఒక పద్ధతి ప్రకారం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పాల్గొంటోందని, పరిశుభ్రతతోనే ఆరోగ్యం చేకూరుతుందని ముఖ్యంగా మహిళలు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని స్మార్ట్‌సిటీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ బాలమోహన్‌దాస్, ఉషా గజపతిరాజు, జి.జె.వల్సరాజ్, అశోక కుమారి తదితరులు పాల్గొన్నారు.

## యువబాక్సర్ నీలిమకు సత్కారం

భీమునిపట్నం: భీమిలి మండలం తాటితూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో యువబాక్సర్ కోరాడ నీలిమను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రదానోపాధ్యాయుడు టి.ఎ.సత్యనారాయణ మాట్లా డుతూ నీలిమ ఈ పాఠశాలలో 6నుండి 10వరకూ చదివిందనీ, 2016లో 10వ తరగతి పూర్తి చేసిందని, నవంబర్ 22న ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన జాతీయ స్థాయి బాక్సింగ్ లో ప్రధమస్థానం సాధించి బంగారు పతకం కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈ విజయం పాఠశాలకు,జిల్లాకు గర్వ కారణమని అన్నారు. ప్రతీ విద్యార్థి నీలిమను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. కోరాడ నీలిమ మాట్లాడుతూ పేదరైతు కుటుంబం లో పుట్టిన కారణంగా ఆర్థిక స్థోమత లేక పోటీలకు వెళ్ళలేకపోతు న్నాననీ,దాతలు సహాయం చేస్తే పోటీలలో విజయం సాధించి గ్రామానికి పేరు తేనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.ఎస్.వి ప్రసాదరావు, మురళీధర్, అప్పల నాయుడు, శ్రీనివాసరావు, సురేష్ బాబు, ప్రభావతి, సత్యవతి, సునీలా విజయకుమారి, విజయ కుమారి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## విశాఖ సర్వతోముఖాభివృద్ధే ధ్యేయం

### పురపాలక శాఖ మంత్రి బొత్ససత్యనారాయణ

విశాఖపట్నం : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విశాఖపట్నం నగరాన్ని ప్రముఖ నగరంగా అభివృద్ధి చేసేందుకు ఆసక్తి గా ఉన్నారని రాష్ట్ర పురపాలక పరిపాలన నగర అభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం ఎం.ఆర్.డి.ఏ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విశాఖపట్నానికి మెట్రో రైలు ప్రాజెక్టును ప్రారంభించాలని ఆయన ఆదేశించారని చెప్పారు. విశాఖపట్నాన్ని చెన్నై ముంబై నగరాల అభివృద్ధి చేయాలన్నదే ముఖ్యమంత్రి అభిమతమని తెలిపారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎన్ఏడి వద్ద నిర్మిస్తున్న ఫ్లై ఓవర్, ట్రాఫిక్ సమస్యలు, ప్రస్తుతం అమలులో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలు బీచ్ సుందరీకరణ మొదలైన వాటి పై సమీక్షించారు అన్నారు. విశాఖ అభివృద్ధిపై ప్రతినెల సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. అమరావతి మెట్రో రైల్ ప్రాజెక్ట్ ఎండి రామకృష్ణారెడ్డికి విశాఖ మెట్రో ప్రాజెక్టు రూపొందించేందుకు నియమించారని, వారు మెట్రో ప్రాజెక్టు ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు. ముందుగా గాజువాక నుండి కొమ్మాది, గురుద్వారా పాత పోస్ట్ ఆఫీస్ తాడిచెట్లపాలెం వాల్తేరు కారిడార్లను ప్రారంభించడం జరుగుతుందని, తరువాత అనకాపల్లి పెందుర్తి ఆనందపురం భోగాపురంలకు మెట్రో విస్తరిస్తామని తెలిపారు. ప్రాజెక్టు ఖర్చు, నిధులు కాలపరిమితి మొదలైనవాటిపై చర్చించామన్నారు. వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని వి.ఎం.ఆర్.డి.ఎ. మాస్టర్ ప్లాన్ డిసెంబర్ 31 లోపున జరుగుతుందన్నారు. మధ్యతరగతికి టిట్కో గృహం ఉచితం బలహీన వర్గాలు వారికి ప్రభుత్వం టిట్కో ద్వారా నిర్మిస్తున్న 14368 ఇళ్లకు రివర్స్ టెండరింగ్ ద్వారా ప్రభుత్వానికి రూ 106 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. రూ.707 కోట్లకు గాను రూ.661 కోట్లకే టెండరు పాడారని చెప్పారు.430 చ.గ. 360 చ.గ 300 చ.గ ఇల్లు నిర్మిస్తున్నట్లు, వీటిలో 300 చ.గ.ఇళ్లకు వాయిదాల పద్ధతి ని కట్టే మొత్తాన్ని తగ్గించినట్లు చెప్పారు. జనవరి నాటికి ఎన్ఏడి ఫ్లైఓవర్‌లో మద్దిలపాలెం ఎయిర్ పోర్టు రోడ్డు బ్రిడ్జి పూర్తవుతుందని మార్చి నెల నాటికి పెందుర్తి విశాఖపట్నం రోడ్డు కూడా పూర్తవుతుందని మంత్రి తెలియజేశారు. జూన్ నాటికి ఫ్లైఓవర్ సంపూర్ణంగా పూర్తవుతుందని వెల్లడించారు. వి.ఎం.ఆర్.డి.ఏ.అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు ఈ రోజు శుభదినం అని చెప్పారు. ఈ ప్రాంత వాసుల చిరకాల కోరిక అని, ఇక్కడ సమస్యలన్నీ ముఖ్యమంత్రి సునిశితంగా పరిశీలన చేశారని చెప్పారు. అభివృద్ధి పై అందరి అభిప్రాయాలను తెలుసుకొని ఇటువంటి కానుకలు అందిస్తున్నారని సీ.ఎం గారికి ధన్యవాదాలు అని పేర్కొన్నారు.



## ప్రజల సహకారంతోనే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో విశాఖ ఉత్తమ ర్యాంకు సాధ్యం

### -స్వచ్ఛ విశాఖ అంబాసిడర్స్ కన్వీనర్ ప్రొ.వి.బాలమోహన్‌దాస్




విశాఖపట్నం : మహా విశాఖ నగర పాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షణ్ 2020 లో ప్రథమ స్థానం పొందాలంటే ముఖ్యంగా ప్రజల సహకారంతోనే సాధ్యమవుతుందని స్వచ్ఛ విశాఖ అంబాసిడర్స్ కన్వీనర్ .వి. బాల మోహన్ దాస్ తెలిపారు. మహా విశాఖ నగర పాలక సంస్థ, జోన్- 4 అధికారులు, సి.ఎం.ఓ. హెచ్, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్లతో కలిసి శనివారం జోన్- 4 లో గల 35 వ వార్డు లో ప్రజలను చైతన్య పరుచుటకు జరుగబోయే స్వచ్ఛ సర్వేక్షణ్ 2020 లో భాగంగా పలుచోట్ల అవగాహన కార్య క్రమాలు చేపట్టారు.

ఈ కార్యక్రమములో వార్డులో గల ప్రతి ఇంటి వద్దకు స్వచ్ఛ విశాఖ అంబాసిడర్స్ వెళ్లి ఇంటి ముందు కాలువలలో బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేయరాదని, ప్రతి ఇంటిలో రోజూ తడి, పొడి చెత్త వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని, తడి చెత్తను ఇంటిలోనే సేంద్రయ ఎరువుగా తయారు చేసి మరల మీ ఇంటిలో పెంచుతున్న మొక్కలకు ఉపయోగించాలని, తద్వారా మీకు ఆర్థిక లాభం చేకురుతుందని మరియు ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. అలాగే వాణిజ్య ప్రదేశాలలో ఉన్న వ్యాపారస్తులు ప్లాస్టిక్ క్యారి బ్యాగులు, ఒక్కసారికి మాత్రమే వినియోగించగల ప్లాస్టిక్ వస్తువులు విక్రయించ రాదని మరియు వినియోగించరాదన్నారు. ఇలాంటి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు వలన మూగజీవులు, పక్షులు, జలరాశులు ప్రణాలు కోల్పోవడమే కాకుండా పర్యావరణానికి హాని కలుగుతుందని వివరించారు.ప్లాస్టిక్ వస్తువులకి ప్రత్యామ్నాయ వస్తువులు అయినపేపరు, గుడ్డ లేదా నార సంచులను మరియు స్టీల్ వస్తువులను ఉపయోగించాలని అంబా సిడర్లు ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం సి.ఎం.ఓ. హెచ్ డా.హేమంత్, జోనల్ కమిషనర్ పి.సింహాచలం ప్రజల సహకారంతోనే స్వచ్ఛ సర్వేక్షణ్ లో స్వచ్ఛ విశాఖ ప్రధమ స్థానం సాధించగలదని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్వచ్ఛ అంబాసిడర్లు ప్రొ.జిఎస్ఎన్.రాజు, విశ్వేశ్వరావు, వలసరాజ్, ఎ.ఎం.ఓ. హెచ్ డా.రాజేష్, శానిటరీ సూపర్ వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ఛారిటబుల్ ట్రస్ట్ బాలలకు స్నాక్స్ అందజేత

భీమునిపట్నం: తగరపువలస సన్ స్కూల్ అధినేత కైతుపల్లి శ్రీనివాసరావు పుట్టిన రోజు వేడుకలు మన కుటుంబం చారిటబుల్ ట్రస్టు బాలల సంరక్షణ కేంద్రం పిల్లల మధ్య జరుపుకొన్నట్లు సంస్థ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా పిల్లలకు స్నాక్స్ ఏర్పాటు చేసినందుకు వుయ్ కేర్ యు మరియు హెల్పింగ్ హేండ్స్ తరుపున ధన్యవాదాలు చెప్పారు. మొట్టమొదటి సారిగా ఆశ్రమంకు వచ్చినందుకు పిల్లలు సాలువాతో ఆయనను సన్మానం చేసి ఒక పూల మొక్కను బహు మానంగా అంద జేశారనీ అన్నారు. ఈ సందర్భంగా కైతుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలు భవిష్యత్తులో సమాజంలో ఎలా నడుచుకోవాలి అనే విషయాన్ని పిల్లలకు వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బసవ కృష్ణమూరి పాల్గొన్నారు.



# అసంఘటిత కార్మికుల పింఛను పథకం ద్వారా లబ్దిపొందాలి

## శాసన సభ్యులు ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం : అంఘటిత కార్మికుల పింఛను పథకం ద్వారా లబ్ది పొందాలని శాసన సభ్యులు ధర్మాన ప్రసాద రావు అసంఘటిత కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్-ధన్ వారోత్సవాల కార్యక్రమాన్ని కార్మిక శాఖ నిర్వహించింది. కార్యక్రమం సంయుక్త కలెక్టర్-2 అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా శాసన సభ్యులు ధర్మాన ప్రసాద రావు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్ ధన్ పథకాన్ని అమలు చేస్తున్నదన్నారు. ఈ నెల 30 నుండి డిశంబరు 6వ తేదీ వరకు వారోత్సవార కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అధికారులు లబ్దిదారులకు పథకాలపై అవగాహన కలిగించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా వర్తకులకు నూతన పథకం, అసంఘటిత కార్మికులు మరియు చిరు వ్యాపారులకు పింఛను పథకాన్ని వర్తింప చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా టళ్ళలో పనిచేసే వారు, తోపుడు బండి ద్వారా చిరు వ్యాపారం చేసుకునే వారు, హమాలీలు, ఇంటి పని వారు సైతం లబ్ది పొందవచ్చునని తెలిపారు. ముఖ్యంగా మన జిల్లాలో అధిక సంఖ్యలో అసంఘటిత కార్మికులు వున్నారని తెలిపారు. ఉపాధి కోసం వలస వెళ్ళే వారు కూడా అధికంగా వున్నారని తెలిపారు. వలసల నివారణకోసం కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశ పెట్టిందని తెలిపారు. 18 నుండి 40 సం.ల మధ్య వయస్సు కల అసంఘటిత కార్మికులంతా ఈ పథకంలో నమోదు కావాలన్నారు. లబ్దిదారుల వయస్సును బట్టి నెలకు 55 రూపాయల నుండి 200 రూపాయల వరకు చెల్లించవలసి వుంటుందన్నారు. వృద్ధాప్య దశలో 60 సం.ల తర్వాత ప్రతీ నెల మూడు వేల రూపాయల పింఛనును పొందవచ్చునని తెలిపారు. వృద్ధాప్య దశలో ఈ పింఛను ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి పొందే పింఛనుతో పాటు ఈ పింఛనును కూడా పొందవచ్చునని తెలిపారు. పింఛనుదారుడు మరణించిన సందర్భంలో అతని భాగస్వామికి రూ.1500 లు నెలవారీ పింఛను మంజూరు కాబడుతుందన్నారు. స్వయం శక్తి సంఘ సభ్యులు, గ్రామ వాలంటీర్ల ద్వారా లబ్దిదారులను గుర్తించి వారిని ఈ పథకంలో చేర్పించాలని అధికారులకు శాసన సభ్యులు సూచించారు. వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నిజాయితీపాలన అందిస్తున్నారని పారదర్శకంగా పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ అంధవరపు వరాహ నరసింహం మాట్లాడుతూ, ప్రతీ నిరుపేద కుటుంబం లబ్ది పొందే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అసంఘటిత కార్మికులంతా ఈ పథకంలో నమోదయి, పూర్తి లబ్ది పొందాలని తెలిపారు. అనంతరం ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్ ధన్ పింఛను పథకంలో నమోదు చేసుకున్న సూర్యకుమారి, పార్వతిలకు ధృవీకరణ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమానికి కార్మిక శాఖ ఉప కమీషనరు ప్రసాదరావు, సహాయ కమీషనర్లు రాధాకుమారి, పురుషోత్తం, మెప్మా పి.డి. కిరణ్ కుమార్, పట్నాల శ్రీను, గొండు రఘురాం, గొండు కృష్ణమూర్తి, మాజీ మున్సిపల్ వైస్.చైర్ పర్సన్ అలివేలు మంగ, వివిధ కార్మిక సంఘ నాయకులు, తదితరులు హాజరైనారు.

# గ్రీన్ డేల్ లో కుటుంబ సరదా సంబరాలు



మధురవాడ : మహా విశాఖ 5 వ వార్డ్ పరిధి గ్రీన్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ లో పేరెంట్స్ ఫన్ డె నిర్వహించారు, విద్య పట్ల పసితనం నుంచే ఆసక్తి పెంచే లక్ష్యంతో కుటుంబ సరదా దినోత్సవాలను విద్యార్థుల కుటుంబాలతో నిర్వహించారు, ఈ సందర్భంగ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దివ్యాదాస్ మాట్లాడుతూ ఎప్పుడూ పిల్లలకు పాటాలు చెప్పడం పంపించివేయడమే కాకుండా స్విమ్మింగ్, డ్రాయింగ్, స్పోర్ట్స్, తోపాటు ఒక జాతరకు కుటుంబ సమేతంగా ఎలా వెళ్లి ఆనందం వెలిబుచ్చుతారో అదే క్రమం లో స్కూల్ ప్రాంగణంలో గ్రామీణ వాతావరణంతో పాటు నేటి తరానికి కావలసిన హంగులతో కార్యక్రమాలను తీర్చిదిద్దా మన్నారు.

విద్యార్థులు వారి కుటుంబాలతో ఇక్కడే పాల్గొని వాటి యొక్క అనుభవాన్ని కలిగి ఉత్తేజ భరితులవుతారని, ఇటువంటి కార్యక్రమాలు కారణంగా స్కూల్, చదువు, అంటే విసుగు అనేది లేకుండా విద్యార్థులుకు మరింత ఉత్సాహం పెరుగుతుందన్నారు.ఈ సందర్భంగ ప్రతిభకనబరిచిన విద్యార్థులకు చైర్మన్ రవీంద్ర బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ డా.ఎస్.విజయ రవీంద్ర, ప్రిన్సిపాల్ శారదా రెడ్డి, డైరెక్టర్ దీపికా దాస్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.


## ప్రజాస్వామ్యమా ? కీచక రాజ్యమా?

## ప్రియాంక రెడ్డిని హత్య చేసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి - ఐద్వా

విశాఖపట్నం : సభ్య సమాజం సిగ్గుపడేలా డాక్టర్ ప్రియంకా రెడ్డిని అత్యాచారం చేసి, హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఐద్వా జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణామార్కెట్ వద్ద మహిళలు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ముందుగా ప్రసాద్ గార్డెన్ వద్ద నుండి దుర్గాలమ్మ గుడి వరకు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.యన్.మాధవి, జగదాంబ జోన్ సహాయ కార్యదర్శులు యం. అన్నపూర్ణ, యస్. పార్వతి, యన్. పైడిరాజు, కే. వరలక్ష్మి మాట్లాడుతూ హైదరాబాద్ వంటి మహానగరంలోనే మహిళలకు రక్షణ కల్పించలేక పోవడం సిగ్గుచేటని, ప్రియాంక రెడ్డి, వరంగల్ లో మానస, కర్నూల్ లో కన్న తండ్రి చేతిలో అత్యాచారానికి గురైన కూతురు వంటి సంఘటనలు చూస్తుంటే అసలు మన దేశం ఎక్కడికి పోతున్నదో అని భయం కలుగు తున్నదని అన్నారు. ప్రియంకా రెడ్డి సంఘటన ప్రజలందరినీ కంటతడి పెట్టిస్తున్నదని, నిర్భయ, ఆసీఫా సంఘటనలను మరచిపోక ముందే ప్రియాంకరెడ్డి కోల్పోయామని, ఈ సంఘటనలో పోలీసులు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించారని, మహిళల రక్షణకు ఉపయోగపడని పోలీసు వ్యవస్థ ఎవరిని ఉద్ధరించడానికి ఉందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# విశాఖ బాలోత్సవంలో రెండవరోజు అలరించిన

# అకడమిక్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు



విశాఖపట్నం : వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ నిర్వహిస్తున్న విశాఖ బాలోత్సవం 19 మొత్తం 30 రకాల ఈవెంట్స్ జరిగాయి దీనిలో సుమారుగా పదిహేను వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈరోజు సాహిత్యానికి సంబంధించిన అంశాలు ప్రధానంగా ఉన్నాయి.

కథా రచన, కవితా రచన, కథా విశ్లేషణ, కథ చెబుతాను, పేపర్ తో బొమ్మలు చేయడం, ఉపన్యాస పోటీలు, మెమరీ టెస్ట్. వీటితో తో పాటు సాంస్కృతిక అంశాలు జానపద, దేశభక్తి గీతాలాపన, క్లాసికల్ డాన్స్, ఏకపాత్రాభినయం, లఘు చిత్ర విశ్లేషణ, స్టాండప్ కామెడీ, జానపద గీతాలు ఉన్నాయి. 50 మంది జడ్జీలు పాల్గొన్నారు. వీరిలో సాహితీ స్రవంతి నుంచి, ప్రజానాట్య మండలి సభ్యులు,

కథా రచయిత జె.పి. శర్మ, ఫైన్ ఆర్ట్స్ శిల్ప, రమణ మొదలైన వారు పాల్గొన్నారు.

## హాస్యామృతాన్ని పంచిన 'హాస్యదర్బార్'

విశాఖపట్నం : హాస్యదర్బార్ ఆధ్వర్యంలో శనివారం విశాఖ పౌరగ్రంథాలయంలో పద్మజారెడ్డి పర్యవేక్షణలో ఎస్.ఎస్.నాయుడు సారధ్యంలో, జవ్వాదిలక్ష్మి స్వాగతం పలుకగా, ప్రధాన ఉపాధ్యక్షురాలు:కార్యదర్శి కోరుకొండ రంగారావు ఆద్యంతము తన వ్యాఖ్యానముతో అలరించారు. జుహిత జవ్వాది లక్ష్మిప్రార్ధనాగీతంతో ప్రారంభమైన హాస్యకార్యక్రమంలో ఎస్.ఎస్.ఎన్.రాజు, గీతం, స్నేహాంజలి వారి జానపదనృత్యం, ధార్మిక రింగ్‌డాన్స్, లక్ష్మిరెడ్డి బృందం కోలాటం అందరినీ ఎస్.ఎస్. ఎన్.రాజు ఆకట్టుకున్నాయి. క్లబ్ సభ్యులు రంగారావు, నాయుడు, త్రినాధ్, శేషు, అన్వేష్, ప్రసాద్,రవిజోషిత, పంతుల లలిత, అంజలి ఘోష్, ప్రదర్శించిన 'హీరోయిన్ సెలక్షన్', 'హెూటల్', ప్రధాన కార్యదర్శి'అదిగోపులి', 'సర్కస్', 'గాబరా మనిషి', 'దొంగ సమయస్ఫూర్తి', 'సెవెన్ వీక్స్', 'డామినేషన్' కోరుకొండ రంగారావువంటి కామెడీ స్కిట్స్ నవ్వుల సునామీ సృష్టించాయి. దీనికి ముందుగా నాని బోజన్న వ్రాసిన పాటను, లక్ష్మి పాడగా, డా॥ఎ రాజేష్, ఎం.ఎస్.మాధవ్ డా.షణ్ముఖ్ మాధవ్ వీడియోగా రూపకల్పన చేసిన ఆ వీడియో పాటను ముఖ్య అతిథి కార్యనిర్వాహక కార్యదర్శి: జి.ఎస్.ఎన్.రాజు చిట్టిబాబు, దాస్, రమణమూర్తి, మళ్ళ వెంకటరావు, వీరూమామ, పద్మజారెడ్డి చేతులమీదుగా విడుదల చేశారు.

# విఓఏల అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గం

## విఓఏల తొలగింపులకు ఇచ్చిన సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలి

### - సిటియు విశాఖ జిల్లా కమిటీ

విశాఖపట్నం : 3 ఏళ్ల కాలపరిమితి విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్‌ను వెంటనే ఉపసం హరించుకోవాలని కోరుతూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విఓఏలను అక్రమంగా అరెస్టులు చేయడాన్ని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

విశాఖ జిల్లాలో సుమారు 2 వేల మందికి విఓఏలు పనిచేస్తున్నారు. వీరు ఈ గత 18 ఏళ్ల నుండి గ్రామాల్లో డ్వాక్రా సంఘాల మహిళలను సంఘటితం చేయడం, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేయడంలో విఓఏ లు కీలక పాత్ర పోషించారు. ప్రభుత్వం నుండి ఎటువంటి వేతనం లేకుండానే 16 ఏళ్లు పనిచేసిన వారిని ఇలా అర్ధాంతరంగా ఉద్యోగాల తీసేసి రోడ్ల పాలు చేయడం ఈ ప్రభుత్వానికే చెల్లింది. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 3 ఏళ్ల కాలపరిమితి ఇస్తూ, విఓఏలను తొలగిస్తూ ఈనెల 6వ తేదీ ఇచ్చిన సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఉద్యోగ భద్రత, రాజకీయ వేధింపులు లేకుండా విఓఏలను కొనసాగించాలి.

ఈ సర్క్యులర్‌ను ఇచ్చిన 6వ తేదీ నుండీ స్థానిక ఎంఎల్ఏల ఇళ్ల వద్ద నిరవధికంగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వానికి కనికరం రాలేదు. ఒక వైపు మేం పోరాటం చేస్తుంటే, మరోవైపు కొంత మంది అధికారులు ఇప్పటికే ప్రస్తుత విఓఏలను తొలగించి కొత్త వారిని నియామకాలు కూడా చేస్తున్నారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లో సహించవద్దని, ఈ సర్క్యులర్ రద్దు అయ్యేవరకు పోరాటం చేయాలని, విఓఏల పోరాటానికి సిఐటియు ఎల్లప్పుడు అండగా వుంటుదని తెలియజేస్తున్నది. కార్మిక వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలి. లేకపోతే చంద్రబాబు ప్రభుత్వానికి పట్టినగతే వైసిపి కి పడుతుంది. ఉద్యోగ, కార్మికులపై ఇటువంటి అక్రమ అరెస్టులు చేయడం మానుకోకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని సిఐటియు హెచ్చరిస్తోంది.

# రాష్ట్రంలో జనరంజకంగా సియం జగన్ పాలన కొనసాగుతోంది



తాడేపల్లి : జగన్ పాలనలో ప్రతి ఒక్కరూ సంతృప్తిగా వున్నారు. అందరూ ఊహించిన దానికన్నాముఖ్యమంత్రి... ఎక్కువగా.. చాలా వేగంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆశ్చర్యపోతున్నారు. గత ప్రభుత్వం దారుణంగా రాష్ట్రాన్ని, వ్యవస్థలను విచ్ఛిన్నం చేసి వదిలి వెళ్లిపోయింది. ఈ తరుణంలో వైఎస్ జగన్ ఏ రకంగా నెట్టుకొస్తారోనని అందరూ ఆసక్తిగా చూశారు. అన్ని వర్గాల్లో ఒక సంతృప్తి కలిగేలా జగన్ గారు తన పాలనను సాగిస్తున్నారు. ఈ విధమైన పాలననే మేం కోరుకున్నామనే ఆనందం ప్రజల్లో కనిపిస్తోంది. దేశంలోనే బాగా పనిచేసే ముఖ్యమంత్రుల పేరును తీస్తే పై వరసలో జగన్మోహన్ రెడ్డి పేరు కనిపిస్తోంది. అందరి మన్ననలను పొందే విధంగా ప్రస్తుత పరిపాలన వుందనే భావం సర్వత్రా వ్యక్తమవుతోంది. అధికారం లోకి వచ్చిన ఆరు నెలల్లోనే దాదాపు నూరు నిర్ణయాలు తీసుకున్నారు. ఇది సాధ్యామా అని దశాబ్దాలుగా పాలకులు చాలా వత్తిడికి గురై తీసుకోలేని నిర్ణయాలను... జగన్ గారు కొద్ది రోజుల్లోనే ఆచరణలో చూపారు. పరిపాలనలో ఒక మోడల్ గా అందరికీ ఆయన కనిపిస్తున్నారు. ఒకవైపు ఆయన ఇచ్చిన హామీలు అమలు చేసే విధానం..మరోవైపు అవినీతిరహిత పాలన. అలాగే మరోవైపు గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దే విధానం. గాడితప్పిన వ్యవస్థలను సక్రమంగా పద్ధతిలో పెట్టే పనితీరు. మరోవైపు మెరుగైన పాలన కోసం చేస్తున్న సంస్కరణలు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ ఒక సవ్యసాచిలా పనిచేస్తున్నారు. ఆయన పాలనను రాజకీయ విశ్లేషకులు ప్రసంశిస్తున్నారు. ఆయనతో కలిపి పనిచేస్తున్న మాకు ఎంతో గర్వంగా వుంది. ఇటువంటి నాయకుడి నాయకత్వంలో పనిచేసే అవకాశం వచ్చినందుకు అందరం సంతోషంతో వున్నాం. ఈ ఆరునెలల పాలన అద్భుతంగా కొనసాగింది. ఎవరికీ సాధ్యంకాని నిర్ణయాలు అమలు చేసి చూపించారు. ఇవ్వన్నీ చూస్తున్న కొందరికి మాత్రం ముఖ్యమంత్రి గారి పనితీరు పట్ల కడుపుమంట పెరుగుతోంది. రోజురోజుకు వారి బాద వర్ణనాతీతంగా మారింది. అలా బాధపడుతున్నవారిలో టిడిపి అధినేత చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్, వారి అనుయాయ పార్టీలు వున్నాయి.

ఏ విధంగా ఈ పాలనపై బురద చల్లుదామా అని ప్రయత్నిస్తున్నారు. ఇసుక, ఇంగ్లీష్, రాజదానిలో ఏదో జరిగిపోతోందని అబద్ధాల ఎజెండా తయారు చేసుకుంటున్నారు. చంద్రబాబు అబద్ధాల ఫ్యాక్టరీలో రోజుకో అబద్ధం తయారవుతోంది. దిగజారి పోతున్న టిడిపిని ఏ విధంగా నిలబటెటుకోవాలనే తపనతోనే ఈ బురదచల్లే కార్యక్రమం చేపట్టారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి వుంటే... ఏ విధంగా 23 సీట్లుకు తన పార్టీ పడిపోయిందో విశ్లేషించుకోవాలి.

దానిని బదులు ప్రజలు మెచ్చిన శ్రీ వైఎస్ జగన్ పాలనను విమర్శిస్తే.. మీరు ఏ విధంగా బలపడతారు చంద్రబాబు? గత పదేళ్ళుగా వైఎస్ జగన్ గారిపై దుష్ప్రచారం చేస్తూనే వున్నారు. వాటినే తట్టుకుని యాబై శాతం ఓట్లు, ఎనబై శాతం సీట్లతో అధికారంలోకి వచ్చారు. ఆరునెలలుగా మీరు చేస్తున్న దుష్ప్రచారం ఇప్పుడు పీక్ స్థాయికి వచ్చింది. ఆరునెలల వైఎస్ జగన్ పాలనపై ఒక అబద్ధాల పుస్తకాన్ని ముద్రించారు. ఈ పుస్తకంలో ముంచే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అంటూ ఆరోపించడం మీ దిగజారుడుతనానికి నిదర్శనం. అసలు ఈ దేశంలో ప్రజలను, నమ్ముకున్న వారిని ముంచడంలో వున్న పేటెంట్ హక్కు మీదేకదా చంద్రబాబు మీ మామ నుంచి... రాజధాని రైతుల వరకు ఎవరినైనా ముంచకుండా వదిలేశావా చంద్రబాబు? మీ జీవితకాలం అంతా ఎవరోఒకరిని ముంచి అధికారంలోకి వచ్చిన వ్యక్తివి కావా? మా నాయకుడు వైఎస్ జగన్ మీలా ఎవరినీ ముంచి అధికారంలోకి రాలేదు. పెట్టుబడుల పేరుతో వ్యాపారులను, రాజధాని పేరుతో రైతులను, కమీషన్ల పేరుతో కాంట్రాక్టర్లను, ఓటుకు నోటు పేరుతో ప్రభుత్వాలను.. ఆఖరికి దళితులను, కాపులను కూడా నిండా ముంచిన ఘనత మీదే చంద్రబాబు. ఇసుక మాఫియా తో ఈ రాష్ట్రంలోని భవన నిర్మాణ రంగాన్ని ముంచేశాడు. కాల్ మనీ, సెక్స్ రాకెట్ తో మహిళలను ముంచేశారు. చివరికి అర్చకులను కూడా మీ విధానాలతో ముంచేసిన ఘన చరిత్ర చంద్రబాబు సొంతం. మంచేయడం అనే టైటిల్ మీకే వర్తిస్తుంది. కానీ జగన్మోహన్ రెడ్డికి కాదు. ఎన్టీఆర్ నుంచి హరికృష్ణ వరకు అందరినీ ముంచేశావు. కాబట్టే ప్రజలు మీకు బుద్ధి చెప్పారు. ఇరవై మూడు సీట్లకు పరిమితం చేశారు. ఇంకా మీకు జ్ఞానోదయం కాలేదు. మీ జీవితకాలంలో ఎప్పుడు మీకు జ్ఞానోదయం అవుతుంది చంద్రబాబు? ఆరునెలల పాలనతోనే వైఎస్ జగన్ గారిని ఫెయిల్ అయిపోయిన సీఎంగా చూపాలని అనుకోవడం మీ అవివేకం నువ్వు పాలిచ్చే గోవువు కాదు.. గోవు లాంటి రాష్ట్రాన్ని పిండుకుని నీ హెరిటేజ్ ను పెంచుకున్నావు. నువ్వు సాధు జంతువులాగా... మిగిలిన వారు క్రూరజంతువులుగా చిత్రీకరణ చేయడం హాస్యాస్పదం. మీ మనసులో మాటను గుర్తు చేసుకోండి చంద్రబాబు ఏ వర్గాన్ని వదలకుండా... అన్ని వర్గాలపై హీనస్థాయిలో అభిప్రాయాలు చెప్పిన విషయం మరిచిపోయారా? ఒకరకంగా చెప్పాలంటే రాజధాని వ్యవహారంలో మీ వైఫల్యంకు లోకేష్ ఓటమి నిదర్శనం. మీ తండ్రీ, కొడుకులు ఆత్మవిమర్శ చేసుకోవాలి. మీరు వేసిన పుస్తకం మే 23న శ్రీ వైఎస్ జగన్ గారికి పూర్తి స్థాయి మెజారిటీ వచ్చిన వెంటనే.. రాయడం మొదలు పెట్టినట్లు కనిపిస్తోంది. అబద్ధాల పుట్టగా ఈ పుస్తకం వుంది. వైఎస్ జగన్ గారు వచ్చిన తరువాత విధ్వంసం వచ్చిందని మీ పుస్తకంలో తప్పుడు రాతలు రాస్తారా? ఇది రద్దుల ప్రభుత్వం అంటూ కువిమర్శలు చేస్తున్నారు. మీ ప్రభుత్వంలోని చెత్త పథకాలను రద్దు చేయకపోతే ... ఆ అవినీతిని ఎలా కొనసాగించమని అంటారు. మీ అవినీతి పథకాలను రద్దు చేస్తే... అదిమీకు తప్పుగా కనిపిస్తోందా...? మద్య నిషేదం చాలా పెద్ద తప్పుగా కనపిస్తోందా? రాష్ట్రంలో మద్యనిషేదంను ఎత్తేసిన చరిత్ర చంద్రబాబుది. బెల్ట్ షాప్ లు ఎత్తేస్తామని చంద్రబాబు తొలిసంతకం చేశారు.. కానీ విపరీతంగా వాటిని పెంచారు. వైయస్ జగన్ గారి పాలనలో ఏక్కడైనా బెల్ట్ షాప్ లు కనిపిస్తున్నాయా? దీనికి కూడా చంద్రబాబు బాధపడుతున్నారు. మద్యం అనేది చంద్రబాబుకు ఆయన పార్టీ అనుయాయులకు ఆదాయం కాబట్టి శ్రీ వైఎస్ జగన్ చర్యలకు ఆయనకు బాధ పడుతున్నారు. పత్రికాస్వేచ్ఛపై చంద్రబాబు గగ్గోలు పెట్టడం విడ్డూరంగా వుంది. తప్పుడు వార్తలు రాస్తే.. చట్ట ప్రకారం చర్యలు తీసకుంటామని ఈ ప్రభుత్వం అంటే చంద్రబాబు ఎందుకు బాధ పడుతున్నారు? అయనకు మద్దతు ఇచ్చే మీడియాకు... అబద్దాలు రాసే మీడియాకు ఎక్కడ ఇబ్బంది వస్తుందోనని భయపడుతున్నారా? టిడిపి ఇంకా యాక్టీవ్ గా వుంది అని జనంకు చెప్పుకునేందుకు మీ ప్రయత్నాలు మీరుశీ వైఎస్ జగన్ ప్రభుత్వంపై వేసిన ఈ పుస్తకాన్ని మడిచి లోకేష్ సూట్ కేసులో పెట్టుకుంటే మంచిది. దీనిని బయటకు పెడితే ... ప్రజలు మిమ్మల్ని చీ కొడతారు. మళ్లీ మీరు రావాలని జనం కోరుకుంటున్నారని చంద్రబాబు చెప్పుకోవడం సిగ్గుచేటు వున్న 23 మంది ఎమ్మెల్యేలు కూడా జగన్ దయవల్లే మీ దగ్గర వున్నారని తెలుసుకోండి. మా పార్టీలోకి రావాలంటే ఎవరైనా రాజీనామా చేయాల్సిందేనని శ్రీ వైఎస్ జగన్ గారు ఆనాడు చెప్పడం వల్లే...మీ వద్ద ఇంకా ఎమ్మెల్యేలు కనిపిస్తున్నారు. లక్ష కోట్ల తో నిర్మాణం అంటూ హంగామా చేశారు. రాజధాని చుట్టూ వున్న భూములను మీ బంధువులు, స్నేహితులకు కట్టబెట్టారు. ఇన్ సైడ్ ట్రేడింగ్ కు అవకాశం కల్పించారు. మహా నగరం పేరుతో ప్రజలకు బిల్డప్ ఇచ్చి అయిదేళ్ల కాలంలో ఏమీ చేయకుండా వదిలేశారు. ఇప్పుడు రాజధానికి వచ్చి నేలకు ముద్దులు పెడుతున్నారు. వైఎస్ జగన్ చెప్పినవే కాదు... చెప్పనివి కూడా అమలు చేస్తున్నారు .

మేనిఫేస్టో ఎలా వుండాలి...దానిపై చిత్తశుద్ధి ఎలా వుండాలో...శ్రీ వైఎస్ జగన్ గారిని చూసి మీరు సమీక్షించుకోవాలి. ప్రజల కోసం పనిచేసే నాయకుడికి దమ్ము, ధైర్యం, తెగువ, తెగింపు వుండాలి. కాపునేస్తం అని ప్రకటించి వారికి ఏం న్యాయం చేస్తామో చెప్పాం. అన్ని వర్గాలకు మేలు చేసేలా ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. చంద్రబాబు ఇలా పుస్తకాలు వేసుకుంటూ కాలక్షేపం చేసుకోవడం తప్ప ఇంకేం చేయలేరు. మీరు చేసిన అవినీతిని తవ్వి తీయాలంటే ఎన్ని సంవత్సరాలు పడుతుందో తెలియదు.

# నేడు, రేపు ఉచిత వైద్య శిభిరం



విశాఖపట్నం : కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఈ నెల 1,2 తేదీల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 6 వరకు రామ్ నగర్ లయన్స్ క్లబ్ లో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ఏరియా మేనేజర్ సాగర్ పాల అన్నారు. శనివారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ స్టార్ హెల్త్ బీమా ఆరోగ్య పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

విశాఖలోని ప్రఖ్యాత కార్పొరేట్ ఆసుపత్రులు ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా మందులు పంపిణీ చేస్తాయని తెలిపారు. ప్రజలకు .ఉచిత ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ మెగా - వైద్య శిబిరాన్ని విశాఖ నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అభ్యర్థించారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో కంటి, దంత, ఎముకలు, గైనిక్, గుండె సంబంధించిన పరీక్షలు, క్యాన్సర్ పరీక్షలు, జనరల్ మెడిసిన్, పిల్లల వ్యాధుల నిర్ధారణ, సుగర్, బిపి, ఈసీజీ, 2 డీ ఎకో పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సరిహద్దు మేనేజర్ స్టార్ హెల్త్ సరిహద్దు మేనేజర్ జయ కుమార్, ట్రైనర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# చారిటబుల్ ట్రస్ట్ బాలలకు యూనిఫామ్స్ అందజేత




భీమునిపట్నం: దయ గల గోడ అనే కార్యక్రమం కు వుయ్ కేర్ యు మరియు హెల్పింగ్ హేండ్స్ కి ద సన్ స్కూల్ అధినేత. కైతపల్లి.శ్రీనివాసరావు స్పందిస్తూ వారి స్కూల్ లో ఈ ఏడాది స్కూల్ యూనిఫాం మిగిలినవి వెంటనే ఈ విషయం వెంపాడ శ్రీనివాసరెడ్డికి తెలియజేయగ వాటిని డి.సి.ఆర్.సేవారథం ద్వారా మన కుటుంబం చారిటబుల్ ట్రస్టు బాలల కు అందజేయడం జరిగినది వీటిలో కొన్ని మిగిలిన పేదవారికి అందజేయడం జరుగుతుంది అని శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. మాకు ఎప్పుడూ సహాయ సహకారాలు అందిస్తున్న సన్ స్కూల్ డైరెక్టర్ కైతపల్లి శ్రీనివాసరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు ఆర్ ఎస్ ఎస్ మండల స్థాయి సమావేశం

భీమునిపట్నం: మండల ప్రము ఖ్ ముమ్మిడి శెట్టి ఆదిత్య ఆధ్వర్యంలో ఈ రోజు ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో ఆర్ ఎస్ ఎస్ మండల స్థాయి సమా వేశం సాయంత్రం నాలుగు గంట లకి జరుగునని ఆయన తెలిపారు. దీనిలో మండల కార్య కాలిని ఎస్ గోపి పాల్గొంటార ని తెలిపారు.

# ఘనంగా సత్యదేవుని ప్రాకార సేవ



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి వాసుడైన శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్కి శనివారం ప్రాకారసేవ ఘనంగా జరిగింది.ఉదయం 10 గంటలకు శ్రీ స్వామి,అమ్మవార్లను ప్రాధాన రాజగోపురం వద్దకు తోడ్కొని వచ్చి సర్వాంగ సుందరంగా తిర్చి దిద్దిన వెండి తిరుచ్చిపై ఆశినులు గావించి భక్తుల గోవింద నామస్మర ణాలు,మేళ,తాళాలు నడుమ శ్రీ స్వామి, అమ్మవార్లను ముమ్మారు ప్రాధాన రాజగోపురం చుట్టూ ప్రదక్షిణ గావించారు.ఈ కార్యక్రమంలో ఈవో త్రినాధరావు,ఏసి రమేష్ బాబు,ఏఈవో ప్రసాద్,టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విజయకుమార్ దంపతులకు ఘనంగా పదవీ విరమణ సన్మానం



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం సంస్కృ తోన్నత పాఠశాల నందు సుమారు 24 సంవత్సరములుగా జీవశాస్త్రము,ఆంగ్లము బోధించిన మాష్టారు శనివారం పదవీ విరమణ చేసారు.ఈ పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దేవస్థానం ఏఈవో పాలంకి.జగ్గారావు విచ్చేసి విజయకుమార్ ద్పతులను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయుడు అల్లాడ.వెంకటేశ్వరరావు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు,స్కూలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## -హైదరాబాదు తరహాలో విశాఖమెట్రోరైల్ ప్రాజెక్ట్ నిర్మాణం

## -మంత్రి బొత్ససత్యన్నారాయణ



గాజువాక: రాష్ట్ర ప్రజల సంక్షేమమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతూ, రాష్ట్రాభివృద్ధి సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని రాష్ట్ర మున్సిపల్ శాఖమంత్రి బొత్స సత్యన్నారాయణ పేర్కొన్నారు. శనివారం మహావిశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్‌కు రూట్ పరిశీలనలో భాగంగా రాష్ట్ర మన్సిపల్‌శాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ, పర్యాటకశాఖమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఎంపి ఎం.వి.వి.సత్యన్నారాయణ జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్, వి.యం.ఆర్.డి.ఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి, కలకత్తా మెట్రోరైల్ ప్రాజెక్ట్ అధికారులతో కలిసి గాజువాక నియోజకవర్గంలో పర్యటించి రూట్ మ్యాపును పరిశీలించారు. ఈ సంధర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ విశాఖ నగరవాసుల మెట్రో కల తమ ప్రభుత్వంలో నెరవేరబోతున్నందుకులకు ఆనందంగా ఉందని అన్నారు. మూడు మార్గాలు, 38స్టేషన్‌లు, 42.5కిమీ. 8వేల కోట్లతో ఈ ప్రాజెక్ట్ నిర్మించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. అమరావతి మెట్రోరైల్ కార్పోరేషన్ ప్రతిపాదించగా కేంద్రంప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, దీనిని ప్రతిష్టాత్మకంగా నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందఅన్నారు. హైదరాబాద్ తరహాలో మెట్రోరైల్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలా, లేక ఢీల్లీ మాదిరి అండర్‌గ్రౌండ్ నిర్మాణం చేపట్టాలనేది ముఖ్యమంత్రి నిర్ణయించవలసి వుందని అన్నారు. స్టీల్‌ప్లాంట్ నుంచి కొమ్మాది, గురుద్వారా నుంచి పాతపోస్టాఫీసు, తాటిచెట్ల పాలెం నుంచి చినవాల్తేరు వరకు 42.55కిమీ పొడవు వేయనున్న మెట్రోరైల్ ప్రాజెక్ట్‌ను నిపుణుల బృందంతో పరిశీలించినట్లు తెలిపారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా విశాఖ మెట్రోరైల్ ప్రాజెక్ట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టేందుకు పనులు జరుగుతున్నాయని, ప్రాజెక్ట్ పూర్తైయితే విశాఖకు మంచి గుర్తింపు వస్తుందన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్ విశాఖ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, అంతర్జాతీయ ప్రమాణాలతో విశాఖ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. టెండర్‌లను పిలిచి తొందరగా ప్రాజెక్ట్ పూర్తిచేసి విశాఖకు అంతర్జాతీయ ఖ్యాతి వచ్చేవిధంగా కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీయంసీ కమీషనర్ శ్రీధర్ పలు విభాగాల అధికారులు, వైకాపా నాయకులు కేబుల్‌మూర్తి, పరదేశి, మదీనా వల్లి, భాష,సౌకత్‌ఆలీ,ఎస్.కె.భాషా, లక్ష్మి, రెడ్డిజగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

# మా ప్రక్కన బస్టాండ్ వద్దు మహాప్రభో పూరిగుడిసెలో బ్రతకనివ్వండి



కాత్రేనికోన : కాత్రేనికోన మండలం లో ఉప్పూడి గ్రామంలో గత యాభై సంవత్సరాల క్రితం నాటి నుంచి తల దాచుకుని బ్రతుకుతున్న పూరి ఇల్లు పై దాడి చేసి బస్టాండ్ ల రాజకీయాలు చేస్తున్నారని. బాధితులు భువనేశ్వరి తదితరులు వాపోయారు. మా ప్రక్కన ఉన్న వారిని బస్టాండ్ నిర్మిస్తామని కొందరు ఒప్పించి అవసరం లేనటువంటి బస్టాండ్ ను తెర మీదకు తీసుకువస్తున్నారని తెలిపారు.

దీని వెనుక చీకటి రాజకీయాలు చేస్తూ తమను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉప్పూడి గ్రామంలో బస్టాండ్ కావాల్సి వస్తే చాలా స్థలాలు ఉన్నప్పటికీ యాభై సంవత్సరాలకు పైబడి ఉన్న వారి స్థలంలో ఇటువంటి తప్పుడు రాజకీయాలు చేస్తూ వేదించడం సరికాదన్నారు.కొందరు వ్యక్తులు ఇప్పటికే రెవెన్యూ మరియు పోలీసులు లను తమ గుడిసె,స్థలంలోకు ఉసుగొలిపి పంపిస్తే తాము భయభ్రాంతులకు గురై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని బాధితులు తెలిపారు.

# ఘనంగా ద్విభాష్యం రమణమూర్తి మాష్టారు పదవీ విరమణ మహోత్సవం



అన్నవరం: తూ.గో.జిల్లా పి.ఇ.చిన్నయ్యపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గెజిటెడ్ హెడ్ మాష్టారు గా పనిచేయుచున్న ద్విభాష్యం.వెంకట జగన్నాధ రమణమూర్తి మాష్టారు పదవీ విరమణ మహోత్సవం శనివారం అతిరధ మహారధులు, రాజకీయ నాయకులు, ఎమ్మెల్యేలు,తోటి ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రు లు మధ్య అత్యంత ఉత్సాహ భరితంగా సాగింది. రమణమూర్తి మాష్టారు జీవిత చరిత్రలో భాగంగా ఆయన గత 36 సంవత్సరములుగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా,స్కూల్ అసిస్టెంట్ గా,మండల విద్యాశాఖాధికారిగా పని చేసిన ఈయన ప్రస్తుతం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పి.ఇ.చిన్నయ్యపాలెంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యా యునిగా విద్యాభివృద్ధికి అవిరళ కృషి చేస్తూ,వివిధ సేవా కార్యక్రమంలో పాల్గొంటూ,సౌమ్యులుగా, ఉత్తములుగా,అజాత శత్రువుగా పేరు పొందిన ఈయన శనివారం పదవీ విరమణ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత.పూర్ణ చంద్ర ప్రసాద్ రమణమూర్తి మాష్టారు దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రమణమూర్తి మాష్టారు ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దిన మహనీయుడని,ఆయన తనకు మంచి చిరకాల మిత్రుడు అని,ఆయన శేష జీవితం సుఖ,సంతోషాలతో ఆనందంగా పిల్ల,పాపలతో గడపాలని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహం,డిప్యూటీ ఈవో జయలక్ష్మి, ఎమ్ఈవోలు బాబ్జి,రమణ, శ్రీనివాస్, నాయుడు మరియు మండల ఉపాధ్యాయులు, రవి మాష్టారు,శ్రీమతి భ్రమరాంబ, రోటరీ క్లబ్ సభ్యులు,లయన్స్ క్లబ్ సభ్యులు మరియు విద్యార్థులు,తల్లిదండ్రులు,గ్రామస్థులు తదిత రులు పాల్గొని రమణమూర్తి మాష్టారు దంపతులను ఘనంగా సన్మానించారు.

# ప్రియాంకరెడ్డి కుటుంబానికి పరామర్శ

హైదరాబాద్: ప్రియాంకరెడ్డి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తానని తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ హామీయిచ్చారు. శనివారం ప్రియాంకరెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను గవర్నర్ ఓదార్చారు. ప్రియాంకరెడ్డి తల్లి విజయమ్మ, చెల్లెలు భవ్యారెడ్డిలను దగ్గరకు తీసుకుని ఓదార్చారు. అన్నివిధాల అండగా ఉంటానని భరోసాయిచ్చారు.

పోలీసుల వ్యహారశైలిపై గవర్నర్‌కు స్థానికులు ఈ సందర్భంగా గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యులు వెంటనే ఫిర్యాదు చేసినా పోలీసులు సరిగా స్పందించలేదని, ఎఫ్ఐఆర్ అంటూ తాత్సారం చేశారని ఆరోపించారు. వారు చెప్పిన విషయాలను గవర్నర్ ఓపిగ్గా విన్నారు. ఎటువంటి సహాయం కావాలన్నా తన దగ్గరకు నేరుగా రావొచ్చని ప్రియాంకరెడ్డి కుటుంబ సభ్యులతో గవర్నర్ అన్నారు. ధైర్యంగా ఉండాలని, తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని భవ్యారెడ్డికి సూచించారు. కాగా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు, సినీ ప్రముఖులు కూడా ప్రియాంకరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# చందన బ్రదర్స్‌లో వార్షికోత్సవ డిస్కౌంట్ జర్నీ

అమలాపురం : కోనసీమలో గల అమలాపురం సినిమా రోడ్‌లో గల చందన బ్రదర్స్ డిసెంబర్ 1వ తేదీ నుండి 20వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతిరోజు సరిక్రొత్త వెరైటీలతో భారీ డిస్కౌంట్ జర్నీ ప్రారంభం కానుంది. ఈ డిస్కౌంట్ జర్నీ ప్రత్యేకతను సమస్త వస్త్ర శ్రేణిపై అప్‌టు 50 శాతం, 1+1, 1+2 ఆఫర్స్ ప్రత్యేక కౌంటర్లలో రూ. 1399 లకే 2 సాముద్రిక పట్టు శారీస్, 599 రూపాయలకే 2 న్యూమోడల్ చుడీదార్స్, 799 లకే పిన్‌టెక్స్ చుడీదార్స్, లెనిన్ సూటింగ్స్‌పై 10 టు 19 శాతం, లైట్ వెయిట్ పట్టు శారీస్ 1999, 2299లకు, రూ. 699 లకు 2 పాటియాల చుడీదార్స్, 499లకు 2 చందేరి వర్క్ మెటీరియల్స్, 599లకు 2 ఫ్యాన్సీ వర్క్ మెటీరియల్స్, సూటింగ్స్ & షర్టింగ్స్‌పై 10 నుండి 39 శాతం, బెనారస్, కలకత్తా ఫ్యాన్సీ శారీస్‌పై 39 శాతం, రూ. 75లకే లెగ్గిన్, 999లకే 3 ప్లాజా ఫుల్‌సెట్, లెనిన్ షర్టింగ్స్‌పై 10 నుండి 29 శాతం ఆఫర్స్‌తో పాటు 1000లకు 4 సూరత్ శారీస్ లేదా 6 ఫ్యాన్సీ శారీస్ లేదా 5 క్రేప్ సిల్క్ శారీస్ లేదా 8 కాటన్ శారీస్, 500లకే 5 టాప్స్, రూ. 150లకే ఫ్యాన్సీ కుర్తీ, 200లకు ఫ్రాక్ స్టైల్ టాప్, 250లకు ఫలాజా లెనిన్ బోటమ్స్‌తో పాటు కిడ్స్ విభాగంలో బాయ్స్ షర్ట్స్, జీన్స్, టి-షర్ట్స్, బాబా సూట్స్, లాంగ్ ఫ్రాక్స్, మిడ్డీస్, గాగ్రాచోళీ, క్రేప్ టాప్, లాంగ్ స్కట్స్‌లు 10 నుండి 50 శాతం, క్యాజువల్ షర్ట్స్ & జీన్స్‌పై 10 నుండి 19 శాతం, నేరోఫిట్ జీన్స్ - క్యాజువల్ షర్ట్స్, టి-షర్ట్స్, కాటన్ ట్రౌజర్స్‌పై 1+1 మరియు 1+2 ఆఫర్లతో ప్రత్యేక డిస్కౌంట్లు లభించనున్నాయి. 916 బంగారు ఆభరణాలపై ఒక గ్రాముకు 110 రూపాయలు తగ్గింపును మూడు రోజులు మాత్రమే ఆఫర్‌ను ఇవ్వనున్నారు.

# కార్మికులకు ఇన్సురెన్స్ నమోదు

కాకినాడ: ఆసంఘటిత కార్మికులు, లఘు వ్యాపారులకు పింఛన్ పథకాలు అందించే విధంగా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్మికుల ఇన్సురెన్స్ నమోదు కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు అన్నారు. శనివారం కలక్టర్ కార్యాలయంలోని విధాన గౌతమీ సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి శ్రమయోగి మాన్ ధన్, ప్రధాన మంత్రి లఘు వ్యాపారి మాన్ ధన్ పింఛన్ వారోత్సవాలు కార్యక్రమాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా డిఆర్ఓ సత్తిబాబు మాట్లాడుతూ నవంబర్ 30వ తేదీ నుండి డిశంబర్ 6వ తేదీ వరకు అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులను ఈ పథకాల పై జిల్లాలో విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే ఈ పథకాలపై జిల్లా స్థాయి అమలు కమిటీ సమావేశం జరిగిందన్నారు. ఆయా వర్గాలకు చెందిన కార్మికులకు ఈ పథకాలను సద్వినియోగం చేసుకునే విధంగా సంబంధిత శాఖల అధికారుల సహకారం అందిస్తున్నామని డిఆర్ఓ సత్తిబాబు తెలిపారు.

కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పథకంలో చేరిన వారికి 60 సంవత్సరాలు దాటిన తరువాత నెలకు భరోసా పింఛన్ మూడు వేల రూపాయసల వరకు వస్తుందని తెలిపారు. ప్రీమియం నెలవారీ వివరాలను ఆయన తెలియజేస్తూ 18 సంవత్సరాలు వయస్సు గల వారు నెలకు రూ.55/- , 19 సంవత్సరాల వయస్సుల గల వారు రూ. 58/-, 20 సంవత్సరాల వారు రూ. 61/-, 21 సంవత్స రాల వారు రూ. 64/- , 22 సంవత్సరాలు రూ. 65/-, 23 సంవత్సరాలు రూ. 72/-, 24 సంవత్సరాల వారు రూ. 74/-, 25 సంవత్సరాల వారు రూ. 76/-, 26 సంవత్సల వారు రూ. 85/-, 27 సంవత్సరాల వారు రూ. 90/-, 28 సంవత్సరాల వారు రూ. 95/-, 29 సంవత్సరాల వారు రూ. 100/-, 30 సంవత్సరాల వారు రూ. 105/- , 31 సం. లు వారు రూ. 110/-, 32 సం. లు వారు రూ. 120/- , 33 సం. లు వారు 130/-, 34 సం. వారు రూ. 140/-, 35 సం. లు వారు రూ. 150/- , 36 సం.లు వారు రూ. 160, 37 సం.లు వారు రూ. 170/-, 38 సం.లు వారు రూ. 180/-, 39 సం.లు వారు రూ. 190/- , 40 సం.లు వారు రూ. 200/- నెల ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ స్కీము వలన చెల్లించే నిధికి కేంద్ర ప్రభుత్వం అంతే మొత్తానికి పింఛన్ నిధికి జమ చేస్తుందని ఆయన తెలిపారు.

మరణానంతరం జీవిత భాగస్వామికి 50 శాతం మొత్తం చెల్లిస్తారని అన్నారు. జీవిత భాగస్వామి మృతి చెందాక ఈ పథకం నుండి వైదొలగాలంటే చందా మొత్తాన్ని సంబంధింత వ్యక్తికి వడ్డీతో సహా చెల్లిస్తారని డిప్యూటీ కమీషనర్ తెలిపారు. ఈ ప్రధాన మంత్రి లఘు వ్యాపారి మాన్ ధన్ క్రింద స్వయం ఉపాధిదారులు చిన్న ఇతర లఘు వ్యాపారులు ఈ పథకానికి అర్హులని ఆయన తెలిపారు.

జిల్లా స్థాయిలో జిల్లా కలక్టర్ అధ్యక్షతన 30 శాఖల అధికారులతో జిల్లా మోనిటరింగ్ కమిటీ ఏర్పాటైందని ఆయన తెలియజేశారు. ఈ సమాశంలో మత్స్య శాఖ ,పోర్టు , వ్యవసాయం, డ్వామా, మెప్మాశాఖల అధికారులు తమపరిధిలో పని చేస్తున్న కార్మికులను ఈ పథకాలను సద్వినియోగం చేసుకొనే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ యం,నాగేశ్వరరావు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మి, టి.యన్.టి.యు.సి. ప్రతినిధి గల్లా రాము, ఎఐటియుసి ప్రతినిధి టి.అన్నవరం, కాకినాడ టల్స్ అసోసియేషన్ ప్రతినిధి వెంకటేష్, సంబంధిత ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొని కార్మికులకు ఈ పింఛన్ విధానం అమలు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన పింఛన్ నమోదు కార్యక్రమంలో కార్మికులకు పింఛన్ కార్డులను అందజేశారు.

# ఆడపిల్ల తల్లిగా భయపడుతున్నా..

## ఏపీఐఐసీ ఛైర్మన్, నగరి ఎమ్మెల్యే రోజా



హైదరాబాద్ : శివారు శంషాబాద్ సమీపంలో వెటర్నరీ డాక్టర్‌పై జరిగిన అఘాయిత్యం పై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. తెలంగాణతో పాటూ ఏపీలోనూ మహిళా, ప్రజా సంఘాలు ర్యాలీలు, ఆందోళన లతో హోరెత్తించాయి. తిరుపతిలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఏపీఐఐసీ ఛైర్మన్, నగరి ఎమ్మెల్యే రోజా పాల్గొన్నారు. నిందితుల్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసు కోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఇలాంటి ఘటన గురించి తెలియగానే అయ్యో ఆడపిల్లను ఎందుకు కన్నానా అనిపించింది అన్నారు రోజా. ఆడపిల్లను ఒక అయ్య చేతిలో పెట్టా లన్నా.. ఆ అయ్య ఎలాంటి వాడో తెలియదని వ్యాఖ్యానించారు. ఆడపిల్ల ఆస్పత్రికి వెళితే ఏం జరుగుతుంది.. రోడ్డు మీద వెళు తుంటే ఏమవుతుందో.. ఆఫీసుకు వెళ్లినప్పుడు జరుగుతున్న ఇబ్బందుల్ని చూస్తున్నాం, వింటున్నామని గతంలో జరిగిన ఘటనల్ని గుర్తు చేశారు. ఆడపిల్లల్ని కనడానికి కూడా తల్లి దండ్రులు భయపడే పరిస్థితి వచ్చిందన్నారు ఏపీఐఐసీ ఛైర్మన్. ఏపీలో కూడా మహిళ భద్రతపై ప్రత్యేకంగా ఈ మధ్యే చర్చించాం.. ముఖ్యమంత్రి జగన్ కూడా మా సలహాలను తీసుకున్నారని తెలిపారు. నిర్భయలాంటి చట్టాలు వచ్చినా మానవ మృగాలు ఆడవాళ్లపై అఘాయిత్యాలు చేసి.. దారుణంగా తగులబెట్టే పరిస్థితి వస్తుందంటే వాళ్ల మానసిక పరిస్థితి ఎంత దిగజారిపోతుందో అర్థమవుతుందన్నారు రోజా.మగపిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉంటే మంచిదని అభిప్రాయపడ్డారు. కఠినమైన చట్టాలు అయితే ఉన్నాయి.. కానీ వాటి అమలులో చాలా లొసుగులున్నాయని రోజా అభిప్రాయపడ్డారు. రాజకీయ నేతల పలుకుబడి, పోలీసుల నిర్లక్ష్యం అక్కడక్కడా బయట పడుతోంది అన్నారు. ఆడపిల్లలకు అవగాహన కల్పిస్తున్నా.. అనుకోని సంఘటనలు జరుగుతున్నాయన్నారు.

పెట్రోలింగ్ జరుగుతున్న ప్రాంతంలో.. అది కూడా హైదరాబాద్ వంటి విశ్వనగరం సమీపంలో ఆడిపల్లకు అన్యాయం జరిగిందంటే బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి కేసుల్లో జడ్జిలు వెంటనే ఉరి తీసే విధంగా తీర్పులు ఇవ్వాలన్నారు రోజా నిందితుల తరపున మాట్లాడే మానవ హక్కుల సంఘాలు.. ఆడపిల్లను చంపేసినప్పుడు ఈ సంఘాలు ఎక్కడికిపోయాయి.. మానవ హక్కులు ఏమయ్యాయని ప్రశ్నించారు. నిందితులకు వాళ్లు ఎలా సపోర్ట్ చేస్తారని.. బాధితుల తరపున పోరాడాలని అభిప్రాయపడ్డారు.

ప్రియాంక కేసులో సత్వరమే

# నిందితుల్ని కఠినంగా శిక్షించాలి

## కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి




విశాఖపట్నం : మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్రప్రభుత్వం విఫలమవుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా అధ్యక్షరాలు పేడాడ రమణి కుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మొన్న నిర్భయ నిన్న

ప్రియాంక రెడ్డి నేడు రోజా దేశంలో మహిళలపై అత్యా చారాలు రోజురోజుకి పెరుగుతున్నాయన్నారు. ఢిల్లీలో జరిగిన నిర్భయపై అత్యాచారం మరవకముందే వరం గల్ లో ప్రియాంక రెడ్డి పై అత్యాచారం తమిళనాడు కాంచీపురంలో రోజా అనే యువతిపై అత్యాచారం జరగటం

దారుణమన్నారు. మహిళల రక్షణకు కేంద్ర

ప్రభుత్వం ఒక చట్టం అవలంభించాలని డిమాండ్ చేశారు. మహిళపై అత్యాచారం . చేస్తున్న నేరగాళ్లకు కఠినమైన శిక్షలు విధించాలని ప్రభుత్వం డిమాండ్ చేసారు. దేశంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రాల్లో తమ ఉనికిని చాటుకునేందుకు మాత్రమే ప్రయత్నిస్తున్నాయని, కానీ ప్రజా సంక్షేమమం పట్టడం లేదని విమ ర్శించారు. ఇటీవల జరిగిన - మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రజాస్వా

మ్యానికి విరుద్ధంగా పరిపాలన సాగిస్తామని చూశారని, దానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పార న్నారు. ముఖ్యంగా మహిళల రక్షణపై మోడీ ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. ఆంధ్రా రాష్ట్రంలో కూడా మహిళలకు రక్షణ లేదన్నారు. ప్రియాంకను హత్య చేసిన నిందితుల్ని కఠినంగా శిక్షించాలని, మరల ఎక్కడా కూడా ఇటువంటి సంఘటనలు జరగకుండా సత్వరమే శిక్షలు పడేలా ప్రభుత్వాలు, కృషి చేయాలని పేడాడ రమణి కుమారి డిమాండ్ చేశారు. కార్యక్రమం లో కాంగ్రెస్

సీనియర్ నాయకుడు తోట వాసుదేవరావు, సునంద, మసేనమ్మ, వరలక్ష్మి, పర్వీన్ ఖాన్, గొంప గోవింద్, గుత్తుల శ్రీనివాస్, కవి, పాల్గొన్నారు.

# సింధు.. సీఎం జగన్‌తో భేటీ



అమరావతి : స్టార్ షట్లర్ పూసర్ల వెంకట సింధు (పీవీ సింధు) ఏపీ సీఎం వైఎస్ జగన్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయానికి విచ్చేసిన సింధు.. సీఎం జగన్‌తో భేటీ అయ్యారు. పుష్పగుచ్ఛం అందజేసి జగన్‌కి విషెస్ తెలిపారు. ఈ భేటీలో ఒలింపిక్స్ సన్నద్ధత, బ్యాడ్మింటన్ అకాడమీకి స్థల కేటాయింపులు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. 2020లో జరగనున్న టోక్యో ఒలింపిక్స్‌కు సన్నద్ధమవుతున్నట్లు పీవీ సింధు సీఎంకి తెలియజేశారు. స్పందించిన జగన్ ఒలింపిక్స్‌లో విజయం సాధించాలంటూ ఆల్ ది బెస్ట్ చెప్పి ప్రోత్సహించారు. అలాగే గతంలో ఇచ్చిన హామీ మేరకు విశాఖలో బ్యాడ్మింటన్ అకాడమీకి స్థలం గుర్తిస్తున్నట్లు జగన్ తెలిపారు. అనువైన చోట స్థలం ఎంపిక చేసుకోవాలని సీఎం జగన్ సింధూకి సూచించినట్లు సమాచారం. సీఎం జగన్‌తో భేటీలో మరో ఆసక్తికర చర్చ జరిగినట్లు తెలుస్తోంది. టోక్యో ఒలింపిక్స్‌కి సిద్ధమవుతున్నానని.. అందువల్ల ఆ సమయాన్ని ఆన్‌డ్యూటీగా పరిగణించాలని జగన్‌కి షట్లర్ సింధు విజ్ఞప్తి చేశారు. గత ఒలింపిక్స్‌లో పతకం సాధించిన సింధుకి అప్పటి ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం ప్రకటించిన విషయం తెలిసిందే. ఆమె అధికారికంగా డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు కూడా స్వీకరించారు. ఒలింపిక్స్ సన్నద్ధత కారణంగా విధులకు హాజరుకాలేకపోతున్నానని.. ఆన్‌డ్యూటీగా పరిగణిం చాలని కోరారు.

# జార్ఖండ్‌లో ముగిసిన తొలి విడత పోలింగ్

రాంచీ: జార్ఖండ్‌లో జరుగుతున్న తొలివిడత అసెంబ్లీ ఎన్నికలు ముగిసాయి. పోలింగ్ 62.87 శాతం నమోదయింది. తొలివిడతలో ఈ రోజు జరిగిన 13 అసెంబ్లీ స్థానాలకు ఈసీ పోలింగ్ నిర్వహించింది. జార్ఖండ్‌లో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలకు గాను ఇవాళ 13 స్థానాలకు పోలింగ్ జరిగింది. ఎలక్షన్ కమిషన్ ఎన్నికలకు నవంబర్ 1న నోటిఫికేషన్ జారీ చేయగా.. ఐదు విడతల్లో పోలింగ్ జరుగనుంది. ఐదు విడుతలుగా జరుగనున్న ఈ ఎన్నికలకు వేర్వేరు తేదీల్లో నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ విత్‌డ్రా, పోలింగ్ తేదీలు ఉన్నాయి. కాగా.. తుది ఫలితాలు డిసెంబర్ 23న విడుదలవుతాయి.



*రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడుకు నివాసంలో కుటుంబ సమేతంగా పరామర్శించిన పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు దంపతులు.*

### బీజేపీలోకి ఒకప్పటి స్టార్ హీరోయిన్

నటి నమిత.. కమలం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జేపీ నడ్డా సమక్షంలో ఆమె బీజేపీలో చేశారు. ఆమెకు కాషాయ కండువా కప్పిన నడ్డా.. నమితను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తెలుగు, తమిళంలో నటించిన నమిత.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. నమిత.. తెలుగు అగ్రహీరోలు బాలయ్యతో సింహా, వెంకటేశ్తో జెమిని సినిమాలో నటించారు. పెళ్లి తర్వాత రాజకీయాల్లోకి ఎంటరైన నమిత.. అన్నాడీఎంక్లో పని చేశారు. తాజాగా ఆ పార్టీకి గుడ్ బై చెప్పి కమలం గూటికి చేరారు.

# డా. ప్రియాంక రెడ్డి హత్య నిందితులను వెంటనే ఉరితీయాలి

## - వైకాపా అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ





విశాఖ సిటీ : దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన డాక్టర్ ప్రియాంకా రెడ్డి అత్యాచారం మరియు సజీవదహనం చేసిన ఘటనలోని దుర్మార్గులు నలుగురిని వెంటనే ఉరితీయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు గ్రేటర్ విశాఖపట్నం యువజన అధ్యక్షులు కొండా రాజీవ్ గాంధీ డిమాండ్ చేశారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ ప్రియాంకా రెడ్డి అత్యాచారం మరియు సజీవదహనం ఘటనని నిరసిస్తూ భారీ ఎత్తున మహిళలు విద్యార్థినీ విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ మరియు పశ్చిమ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ మల్ల విజయప్రసాద్ ప్రసాద్ పాల్గొని నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు మహిళలు విద్యార్థులు అందరితో కలిసి నిందితుల దిష్టి బొమ్మని ఒక చెట్టుకి ఉరితీశారు అనంతరం ఆ ప్రాంతమంతా అమర్రహే ప్రియాంక అనే నినాదాలతో మారుమోగింది.

ఈ సందర్భంగా కొండా రాజీవ్ గాంధీ మాట్లాడుతూ ఇటువంటి నీచమైన పనులు చేసే వాళ్ళు మగాళ్లు కాదని వాళ్ళ మృగాలని ఇలాంటి నీచమైన మృగాలకు ఉరిశిక్షే సరైందని నినదించారు అదేవిధంగా మహిళలు కూడా ఆపత్కాల సమయంలో 112, 100 నెంబర్లను సద్వినియోగం చేసుకుంటూ అపాయంలో ఉపాయంతో ముందడుగు వేయాలని కోరారు. ఒక ప్రియాంక రెడ్డి ఒక మానస అలాగే ఇటీవల కాలంలో ఇటువంటి అఘా యిత్యాలు ఎక్కువ అవడం చాలా బాధాకరమని ఖచ్చి తంగా ప్రభుత్వాలు చట్టపరంగా కఠినమైన నిర్ణయాలు తీసుకుంటే రాబోయే రోజుల్లో ఇటువంటి తప్పుడు ఆలోచనలు చేయడానికి కూడా భయపడతారని తెలియజేశారు. ఇటువంటి అఘా యిత్యాలకు మూల కారణం ప్రధాన కారణం అయినటువంటి మద్యం విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దశలవారీ మద్యపాన నిషేధంతో ముంద డుగు వేస్తూ దేశానికే ఆదర్శ ప్రాయంగా నిలుస్తున్నారు అని కచ్చితంగా జగన్మోహన్ రెడ్డి బాటలో మిగతా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు నడవాలని మద్యపాన నిషేధాన్ని అమలు పరిచి ఇటువంటి సంఘటనల జరగకుండా చర్యలు తీసు కోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు బోని శివరామకృష్ణ, మహిళా విభాగం అధ్యక్షురాలు గరికిన గౌరీ, సేవాదళ్ నగర అధ్యక్షులు వాసు, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీదేవి వర్మ, సబీరా బేగం, ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ చంద్ర, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి గేడ్డం ఉమ, 29వ వార్డు అధ్యక్షురాలు తోట పద్మావతి, 15వ వార్డు ప్రెసిడెంట్ సర్వేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కేరళ విజయ్ చందర్, పచ్చలపల్లి రాము, యూత్ ప్రెసిడెంట్, యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి తుల్లి చంద్రశేఖర్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి నల్ల రవి, గాజువాక నియోజక వర్గం అధ్యక్షుడు ఏలూరి రాజేష్, విశాఖపట్నం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శులు సుబ్రహ్మణ్యం లండ రమణ వార్డు అధ్యక్షులు సూరి ప్రసాద్, యాసీన్, వరలక్ష్మి, విజయ్, చల్ల గోవిందు వాసు మహేష్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రియాంక రెడ్డి హత్యకు నిరసనగా కొవ్వొత్తుల నిరసన



సీతమ్మ ధార : తెలంగాణలో హత్య చేయబడిన డాక్టర్ ప్రియాంక రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని మరియు హత్యచేసిన నిందితులకు ఉరిశిక్ష వేయాలని కోరుతూ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద కొవ్వొ త్తుల ర్యాలీ జరిగింది.ఈ ర్యాలీలో మహిళలు, రాష్ట్ర, పార్లమెంట్, సిటీ, నాయ కులు, మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయ కులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి జైలు వద్ద ఉద్రిక్తత

హైదరాబాద్: చర్లపల్లి జైలు వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ వద్ద ఎదురైన నిరసనలు.. చర్లపల్లి జైలు వద్ద కూడా కొనసాగుతున్నాయి. ప్రియాంకారెడ్డి హత్య కేసు నిందితులను తమకు అప్పగించాంటూ కొంత మంది యువకులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే పోలీసులతో యువకులు వాగ్వాదానికి దిగారు. దీంతో పోలీసులు, ఆందోళనకారుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. వారిని అడ్డుకునేందుకు పెద్ద ఎత్తన పోలీసులు రంగంలోకి దిగారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com